# ఖమ్మం సెంటర్ 50వ వార్షికోత్సవం

ఖమ్మం సెంటర్ గోల్డెన్ జూబ్లీ వార్షికోత్సవాలను ఆగస్టు 2012 జరుపుకోవాలని నిశ్చయించినట్లు సెంటర్ కార్యదర్శి శ్రీ ఆర్.రామచంద్రయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా అంతర్జాతీయ బాబా ప్రేమిక సహవాస్‌ను ఖమ్మంలో నిర్వహించాలని తలపెట్టినట్లు పేర్కొన్నారు. ఈ మేరకు తగిన సలహాలు- సూచనలు పంపవల్సిందిగా ఆయన కోరారు.

అదేమాదిరి బాబా ట్రస్టు వారు నవంబరు 2012లో పూనేలోని గురుప్రసాద్‌లో నిర్వహించిన ప్రాక్-పశ్చిమ ప్రేమిక సహవాస్‌కూ 50 సంవత్సరాలు నిండుతున్న సందర్భంగా ఓ ప్రత్యేక కార్యక్రమం నిర్వహింప తలపెట్టినట్లు వర్తమానం అందింది.

# శ్రీకాకుళం సెంటర్49వ వార్షికోత్సవం

శ్రీకాకుళం సెంటర్ 49వ వార్షికోత్సవం సందర్భంగా **29.8.2010 (ఆదివారం) ఉదయం 9 గంటల నుండి ఒంటి గంట** వరకూ ప్రత్యేక బాబా సహవాస్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు శ్రీ రంగప్రసాద్, కార్యదర్శి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన వక్తలుగా శ్రీ తోట నాగేశ్వరరావు (హైదరాబాద్), శ్రీ వై.ఎస్.రావు, శ్రీ క్రిషన్‌రావు, పాల్గొంటున్నారు. శ్రీ కె.జగన్నాథరావు, (శ్రీకాకుళం) కార్యక్రమాన్ని నిర్వహిస్తారని ఆయన అన్నారు.

# క్రొత్త సిడిలు విడుదల

శ్రీ మంత్రవాది శ్రీరామమూర్తి, (గుంటూరు) రచించిన మెహెరుడి గీతాలతో కూడిన మూడు ఆడియో సిడిలు జూన్ 27న జూబ్లీ సెంటర్‌లో శ్రీ రామక్రిష్టయ్య, శ్రీ ఎమ్.వి. ఆర్.కె.బాలాజీ, శ్రీ ఎ.జనార్ధన్ రావు (నిజామాబాద్) విడుదల చేశారు. వీటి ఖరీదు ఇతమిద్ధంగా ఇంత అని పేర్కొనలేదు. ప్రేమికులు వీటి మూల్యంగా చెల్లించే నగదును గుంటూరు బాబా సెంటర్ అభివృద్ధికి కేటాయిస్తానని శ్రీమంత్రవాది పేర్కొన్నారు.

Printed and published and owned by Dasika Nirmaladevi printed at Sai Srinivasa Printers, Khairatabad, Hyderabad, published at Koti Meher Centre, Esamia Bazar, Koti, behind Govt. Women's College, Hyderabad.
**Editor: D.Nirmaladevi**

RNI No. APTEL/2002/7310 Postal Concession: R&D/
RNP/789/2009-11, Dt.07-01-2009

# మెహెర్‌బాబా

**అవతార్ మెహెర్‌బాబాకే అంకితమైన మాసపత్రిక**

సంపుటి :10 సంచిక: 03 హైదరాబాద్ 2010 జూలై పేజీలు: 40

**Please visit : www.srimeherbaba.com** **వార్షిక సభ్యత్వం : రూ.100/-**



# మెహెరస్థాన్ ధర్మశాల 5 వ వార్షికోత్సవం



**ఆగసు ఒకటో తేదీ (ఆదివారం) ఉదయం 7.30 నుండి సా॥ 5.30 వరకూ... భారీ ఏర్పాట్లు**

మెహెర్‌స్థాన్ ధర్మశాల, కొవ్వూరు వార్షికోత్సవం సందర్భంగా ఆగస్టు ఒకటో తేదీన (ఆదివారం) ఉదయం 7.30 నుండి సా॥ 5.30 వరకూ ప్రేమికుల ప్రత్యేక సహవాస్ మెహెర్‌స్థాన్ కొవ్వూరులో ఏర్పాటు చేసినట్లు శ్రీ వై.ఎస్.రావ్ ఒక ప్రకటనలో తెలిపారు.

ఈ కార్యక్రమంలో శ్రీ మెహెర్‌నాథ్ కల్చూరీ , శ్రీమతి షీలా డేవిడ్ ఫెన్‌స్టర్, శ్రీ రమేష్ జంగ్లే (మెహెరాబాద్), శ్రీ యం.బి.ఖండాలే (మెహెరాబాద్), శ్రీ ప్రభు పోఫలీ, కళ్యాణ్, (మహరాష్ట్ర), శ్రీ ఉజ్జంకర్ గురూజీ, (ఆర్వీ) మహారాష్ట్ర., శ్రీ జిల్-పిల్-వార్ మాధవరావు (మెహెర్‌బాద్), శ్రీ మానిక్ ఉబాలే (నాగపూర్), శ్రీ కె.హెచ్.కె. ప్రసాద్/ శ్రీమతి కె.శారద (హైదరాబాద్) తదితరులు పాల్గొంటారని తెలిపారు. శ్రీ బి.రామక్రిష్ణయ్య, కార్యక్రమ నిర్వహణ చేపడతారని అన్నారు.

## హెల్ప్‌లైన్

మీరు ఎటువంటి ఫిర్యాదులనైనా అందించాలంటే **శ్రీ యన్. మహేశ్వర్‌రావు -040-27964050, 9441218841, శ్రీ కె.యస్. ఓం ప్రకాశ్- 94403-65640,** హైదరాబాద్‌లను సంప్రదించగలరు.

## విజ్ఞప్తి

మెహెర్‌బాబా పత్రికకు వార్షిక చందా రూ. 100/- లేదా జీవిత సభ్యత్వం రూ. 1000/- చెల్లించండి. పత్రిక పురోభివృద్ధికి సహకరించండి. మా అడ్రస్సు ఎడిటర్, మెహెర్‌బాబా, గోదావరి గార్డెన్స్, యాప్రాల్, ప్లాట్ నెం.32, జె.జె. నగర్‌కాలనీ , సికింద్రాబాద్-500 087 ఫోన్: 99595-53218





## బాబా సందేశం

**Why is God called the Beloved? Because we reach Him through love. I am Love Personified. Create love by remembering Me.**

మన ప్రియతమునిగా భగవంతుడిని ఎందుకు పిలుస్తాం?
అయన్ని అమితంగా ప్రేమించడం ద్వారా మనం ఆయన దరి చేరతాం.
నేను ప్రేమస్వరూపుడిని. నన్ను గుర్తుంచుకునేలా నిరంతరం ప్రేమించండి.

గౌరవ సంపాదకులు
**మల్లాది కృష్ణానంద్**
**99595-53218,**
**krishnanandm@yahoo.com**

**వ్యవస్థాపకులు:**
**దశిక ప్రసాదరావు**
040-65699611
040-64542370

## లోపలి పేజీలలో...


| | | |
|---|---|---|
| 1. | సంపాదకీయం | 5 |
| 2. | కేశవ్ నారాయణ నిగం | 6-8 |
| 3. | మెహెర్ చాలీసా | 9-14 |
| 4. | మౌనంలో మెహెరాబాద్ | 15- |
| 5 | లార్డ్‌మెహెర్ | 20-25 |
| 6. | బాబా సన్నిధిలో | 26 |
| 7. | మనస్సు దేవుడు | 27-29 |
| 8. | సంస్కారములపై చర్చాగోష్టి | 30-32 |
| 9. | మెహెర్ దేవునితో | 33 |
| 10. | నీ నామమే... నీ రూపమే | 34 |
| 11. | మౌనమా! | 35 |
| 8. | బాటసారులు | 36-37 |
| 9. | జీవిత సభ్యులు | 38 |


**ఉత్తర ప్రత్యుత్తరాలకు**
ఎడిటర్,
మెహెర్‌బాబా,
గోదావరి గార్డెన్స్, యాప్రాల్,
ప్లాట్ నెం.32,
జె.జె. నగర్‌కాలనీ ,
సికింద్రాబాద్-500 087
ఫోన్: 99595-53218

## మనవి

మీ వ్యాసాలు, లేఖలు ఇతర సమాచారం మాకు ప్రతినెల 4వ తేదీ లోపల అందేలా పంపవలసింది. పత్రికను ప్రతినెల 19 లేదా 20వ తేదీలలో పోస్టు చేస్తున్నాం. మీకు 25వ తేదీలోగా పత్రిక మీ ముంగిట ఉంటుంది.

Please visit : www.srimeherbaba.com



**ఆంధ్రా రెస్ట్‌హౌస్-** బాబా ప్రేమికులు అందరికీ చెందినది. ఈ భవన అభివృద్ధికి, మెహెరాబాద్‌కు విచ్చేసే బాబా ప్రేమికులందరికీ సహాయపడేలా, ప్రతి బాబా ప్రేమికుడు దయచేసి వారి శక్త్యానుసారం ఆర్థికంగా విరాళాలు పంపి సహకరించవల్సింది. జీవిత సభ్యత్వం రూ. 25,000/-. **ఆన్‌లైన్ విరాళాలు-** State Bank of India, VRDI Branch, IFS No. SB IN 0010712, SB A/c No.31057241962

## మరో క్రొత్త పుస్తకం

**మెహెర్‌బాబా సనాతన సందేశం** పేరిట ధర్మవరం బాబా సెంటర్ సందేశాలతో కూడిన చిన్న పుస్తకాన్ని ప్రచురించారు. ఈ పుస్తకాన్ని భావూజీ ఇటీవల జూలై 9న మెహెరాబాద్‌లో ఆవిష్కరించారు. మెహెర్‌బాబా కాలింగ్, స్పార్క్స్ ఆఫ్ సైలెన్స్ అనే ఇంగ్లీషు పుస్తకాలలోని బాబా సందేశాలను శ్రీ దీవి సుబ్బారావు అనువదించగా ప్రచురించినట్లు శ్రీ శేషు చెప్పారు. పుస్తకం వెల. రూ. 20. లభించు స్థలం – అ.మెహెర్‌బాబా సెంటర్, ధర్మవరం, అనంతపురం జిల్లా. 59 అంశాలపై బాబా సందేశాలు, 1931 నుండి మెహెర్‌బాబా తన జన్మదినోత్సవ సందర్భంగా ఇచ్చిన సందేశాలు, ప్రార్థనలుతో మెత్తం 83 పేజీలలో ఆకర్షణీయంగా ప్రచురించారు.ఇది ప్రతి బాబా ప్రేమికుడు తప్పక చదవవల్సిన పుస్తకం.ప్రతి ఇంటా ఉండవల్సిందను.







**సంపాదకీయం**

# వ్యక్తిగతం

మన మనస్సు హెచ్చరించే మాటలు అస్సలు వినవద్దన్నారు, మెహెర్‌బాబా.

మనస్సు బహు చంచలమైనది.

క్షణం తీరిగ్గా వున్నామంటే ఎన్నో ఆలోచనలు మనస్సులోకి వచ్చి చేరతాయి.

వాటిలో చెడు ఆలోచనల శాతమే ఎక్కువ వుండొచ్చు.

మెహెర్‌బాబా ఏమన్నారంటే, చెడు ఆలోచనలు వచ్చినా వాటి మానాన రానివ్వమన్నారు.

వాటిని నిలిపివేసే వృధా ప్రయాస పడొద్దన్నారు.

ఐతే, అలాంటి ఆలోచనలను ఆచరణలో అమలుపరచవద్దని బాబా హెచ్చరించారు.

సామాన్య మానవులుగా మనందరి సంగతి బాగా ఎరిగిన పరమేశ్వరుడిగా మెహెర్‌బాబా ఓ సందర్భంలో ఇలా అన్నారు.

Think of things that you will not hesitate in My presence,
Speak words that you will not hesitate to speak in My presence,
Do things that you will not hesitate to do in My presence

**- Meher Baba**

"మీరు నా ఎదుట ఉన్నప్పుడు మీ మనస్సులో ఎలాంటి ఆలోచనలు వచ్చినా సంకోచించరో,

అలాగే ఎలాంటి మాటలు మాట్లాడ్డానికి వెనుకాడరో,

ఎలాంటి పనులు చేయడానికి వెనుదీయరో,

ఆ మాదిరిగా మీ నిత్యకృత్యంలో మీ నడవడిని నియంత్రించుకోమన్నారు.

ఇదేమీ ఆచరణలో సుళువైన విషయం కాదు.

అందుకు అభ్యాసం కావాలి.

మూల్య నిర్ధారణ వ్యక్తిగతం.

# కేశవ్ నారాయణ్ నిగం



మెహెర్‌బాబా ఎంపిక చేసుకున్న ప్రేమికులలో కేశవన్‌నారాయణ్ నిగం ముఖ్యులు.

ఉత్తర్‌ప్రదేశ్ రాష్ట్రంలోని **హమీర్‌పూర్** జిల్లా మహేవా గ్రామంలో 1909 జూన్ 16న ఆయన జన్మించారు. తండ్రి నంద్‌లాల్ నిగం. తల్లి శ్రీమతి మధురాబాయ్ నిగం.

వారిది అత్యంత పేద కుటుంబం. ఆయన పేదరికాన్ని నిండారా ఆశ్వాదించాడు అని ఆయన సన్నిహిత మిత్రులు చెప్తారు.

కేశవ్ బాబూ అని, కేశవ్‌జీ అనీ ఆయన దగ్గరివారు ఆప్యాయతతో పిలుస్తారు.

గొప్ప పేదరిక కుటుంబంలో పుట్టినా, భగవంతుడు ఆయన చెంతవున్నవాడిలా ప్రభుత్వ స్కాలర్‌షిప్‌లు, స్నేహితుల సహకారంతో లక్నో విశ్వ విద్యాలయలలో బి.ఏ., డిగ్రీ పూర్తి చేసి, ఆ తర్వాత ఎల్.ఎల్.బి చేసి అలహాబాద్ హైకోర్టులో న్యాయవాదిగా ప్రాక్టీసు చేశారు.

చదువుకునే రోజుల్లో ఆయన ఏకసంథగ్రాహి. ఒకటి రెండుసార్లు చదివితే అసలుకు నకలుగా – టెక్స్టుబుక్‌లో వున్న మాటలను ఉన్నది ఉన్నట్లుగా పరీక్షల్లో జవాబులు రాసి కాలేజీ ఫస్టు వచ్చేవాడాయన.

ఇంటర్‌మీడియట్ చదువుతున్న రోజులవి. తర్కశాస్త్రంలో (లాజిక్) క్లాసులో పరీక్ష జరిగింది. ఆ పరీక్షలో పాఠ్యపుస్తకంలోని ప్రతి పదం, కామా, ఫుల్‌స్టాప్‌లతో సహా ఉన్నది ఉన్నట్లు మక్కికి మక్కీ ఆన్సర్‌షీట్‌లో కనబడేసరికి సదరు ఆన్సర్ పేపరు దిద్దిన మాస్టారు ఆశ్చర్యంతో మిస్టర్ నిగం, ఆ ప్రశ్నలకు జవాబులు పుస్తకంలోంచి కాపీ కొట్టావా? అని అడిగారు. లేదు సార్! నిజాయితీతో చదివి రాసిన జవాబులవి అని తెలుసుకున్న ఆ క్లాసు ప్రొఫెసర్, ఆయన సహచర స్నేహితులందరూ అవాక్కయ్యారు.

చదువుకునే రోజుల్లోనే మహాత్మా గాంధీజీ సిద్ధాంతాల పట్ల కేశవ్‌జీ ఆకర్షితుడయ్యాడు. భారత స్వాతంత్ర్య సమర పోరాటంలో చురుకైన పాత్ర పోషించాడాయన. హమీర్‌పూర్ జిల్లా కాంగ్రెస్ కార్యకలాపాలలో గాంధేయవాదిగా





విశేషంగా అనేక కార్యక్రమాలు చేపట్టాడు. సత్యం పట్ల తొలినాళ్ళ నుండీ కేశవ్‌జీ సేవా ధర్మం, నిజాయితీ, దయ, క్షమాగుణం అలవరచుకున్నాడు. ఎట్టి పరిస్థితుల్లోను అన్నింటా నిజాయితీగా సత్యశోధకుడిగా మెలగడానికి అత్యంత ప్రాధాన్యత ఇచ్చాడు. ఈ సద్గుణాలతో హమీర్‌పూర్ జిల్లాలో ఒక ప్రముఖ సంఘసేవకునిగా 1940 దశకంలోనే ఆయన అపారమైన కీర్తి గడించాడు. భారత స్వాతంత్ర్య పోరాటంలో భాగంగా 1941 ఏప్రిల్‌లో, తిరిగి 1943 జనవరిలలో కఠిన జైలు శిక్ష అనుభవించాడాయన.

శ్రీ కృష్ణుడిని తమ ఇలవేల్పుగా, పరమాత్ముడిగా ఆరాధించిన కేశవ్‌జీ 1948 ప్రాంతంలో మెహెరుని సన్నిధికి చెరాడు. తనకు తెలియకుండానే మెహెర్‌బాబాకు అత్యంత సన్నిహిత ప్రేమికుడయ్యారాయన. బాబా సేవలో సంపూర్ణంగా తరించిన ధన్యజీవి కేశవ్ బాబు.

కేశవ్‌బాబు పేరు వినగానే తెలుగు వారికి ఆ మాటకొస్తే బాబా ప్రేమికులందరికీ ముందుగా గుర్తుకు వచ్చేది ఆయన రాసిన **'మెహెర్ చాలీసా'.**

కేశన్‌జీ మెహెర్‌బాబా పట్ల ప్రేమతో ఎన్నో పాటలు రాశారు.

బాబా నవజీవన సమయంలో – ఆయనతో స్వయంగా కలిసి మాట్లాడే అవకాశం లేని సమయంలో రాసుకున్న 40 ప్రేమ గీతాల సమాహారమే మెహెర్ చాలీసా.

1950 మార్చి 24న మెహెర్ చాలీసా రాయడానికి శ్రీ కేశవ్ బాబూ శ్రీకారం చుట్టారు. ఆ రోజుల్లో బాబా నవజీవనంలో భాగంగా హరిద్వార్ పరిసర ప్రాంతాల్లో వున్నారు. ఆ దరిమలా అడపాదడపా పలు గీతాలు రాసి 1950 ఆగస్టు నాటికి కేశవ్‌బాబు మెహెర్ చాలీసా పూర్తి చేశారు.

పలు సందర్భాలలో మెహెర్ చాలీసా లోని మధుర పదాలను సుమారు పది సార్లకు పైగా మెహెర్‌బాబా స్వయంగా కోరుకుని కేశవ్‌జీచే పాడించుకున్నారు.

ఆ దరిమలా బాబా మండలిసభ్యులు సో॥ ఏరుచ్, సో॥ మణిజా ఇరానీలు మెహెర్ చాలీసాను ఇంగ్లీషులో తర్జుమా చేసి ప్రచురించారు.

ఈ ప్రచురణపై మెహెర్‌బాబా తన చేవ్రాలు చేసి కేశవ్‌బాబును ఆశీర్వదించారు.

మెహెర్‌బాబా తొలిసారిగా హమీర్‌పూర్ జిల్లా పర్యటన సందర్భంగా 1952 నవంబర్ 22 మహేవా గ్రామాన్ని సందదర్శించారు. ఆ మర్నాడు అంటే నవంబరు 23న బాబావారి సమక్షంలో తొలిసారిగా మెహెర్‌చాలీసాను కేశవ్ బాబు ఆలాపించారు.

ఆ పాటలు విని బాబా అమితానంద భరితులయ్యారు.

మెహెర్ చాలీసాను నీవే రాశావా? అని బాబా కేశవ్ బాబుని అడిగి తెలుసుకుని–

**" I feel touched by them, they have touched my heart deeply!!"**

అని బాబా అభినందించారు.

2010 జనవరి మెహెర్‌బాబా సంచికలో మెహెర్‌చాలీసా హిందీ లోని ఒరిజినల్

ప్రతిని బాబా ప్రేమికుల సౌలభ్యం కోసం ప్రచురించాం.

సుమారు పది సంవత్సరాల క్రితం తెలుగునాట ప్రతి ఇంటా మెహెర్ చాలీసా చక్కగా గానం చేశేవారు. క్రమేణా చాలీసా గానం చేసేవారు తక్కువయ్యారు. చాలీసా ప్రతులు కూడా అలభ్యమ్యాయి. విశాఖ సెంటర్ బాబా ప్రేమికులు శ్రీ రత్నం గారు చాలీసా తరచు ఆలాపిస్తారని చెప్పగా విన్నాం కానీ, ఈ తరం యువత మెహెర్ చాలీసా అంటే ఏమిటి? అని అడిగినా ఆశ్చర్య పడాల్సిన పన్లేదు.

ఇదిలా ఉంటే, చాలీసాకు ఆంగ్ల అనువాదం, మరాఠీ అనువాదం జరిగిందని తెలిసింది. తెలుగులో రెండు అనువాదాలు లభించాయి. ఒకటి శ్రీ ఏ. రాజగోపాల్, బెంగళూరు పంపారు. మరొకటి శ్రీ ఆర్. రామచంద్రయ్య, ఖమ్మం పంపారు.

శ్రీ రామచంద్రయ్య ఖమ్మం సెంటర్ వారు పంపిన మెహెర్‌చాలీసా అనువాదం సులభంగాను, ఒరిజినల్ హిందీ చాలీసా బాణిలో అవలీలగా ఆలాపించుకునేలాగాను, అలాగే హిందీ చాలీసాకు తెలుగు స్వేశ్చానువాదంగా, సులభశైలిలో వుందని మా అభిప్రాయం.

ఆ కారణంగా, తెలుగులోని ఈ మెహెర్ చాలీసాను హిందీ చాలీసాతో కల్పి-తెలుగు బాబా ప్రేమికుల సౌకర్యార్థం ప్రచురిస్తున్నాం. దయచేసి పరిశీలించగలరు.

శ్రీ కేశవ్ బాబు, బాబావారి ఆదేశానుసారం 1970లో **My life story with Avatar Meher Baba** పేరిట ఇంగ్లీషులో గ్రంథస్థం చేశారు.

కానీ వెంటనే అచ్చులో ప్రచురించలేదు.

ఆ తర్వాత ఇంగ్లీషులో వున్న కేశవ్‌బాబు బ్రయోగ్రఫీని 1988లో హిందీలోకి అనువదించి అచ్చులో ప్రచురించారు.

1987లో కేశవ్‌జీ దేహత్యాగం చేశారు.

ఆ దరిమలా జనవరి 2003లో ఇంగ్లీషులోని కేశవ్‌జీ ఒరిజినల్ ప్రతిని ఆయన కుమార్తె శ్రీమతి మెహెర్ జ్యోతి, లక్నో ప్రచురించారు.

అనేక ఉద్దాన పతనాలతో అద్భుతంగా కొనసాగే శ్రీ కేశవ్ నారాయణ్ నిగం రాసుకున్న వారి జీవిత చరిత్ర- **My life story with Avatar Meher Baba** లోని పలు అంశాలను క్లుప్తంగా, స్వేశ్చానువాదంగా మెహెర్‌బాబా మాసపత్రికలో ఆగస్టు 2010 నుండి ధారావాహికంగా సుమారు మూడు నాలుగు నెలలుపాటు ప్రచురించాలని ప్రతిపాదించడమైంది. ఇందుకు శ్రీ కేశవ్ నారాయణ్ నిగం గారి కుమార్తె శ్రీమతి మెహెర్ జ్యోతి తగిన అనుమతి కూడా ఇటీవల ఇచ్చారు. ఈ వ్యాసంలోని పలు అంశాలు శ్రీ కేశవ్‌జీ గ్రంథంలో నుండి సేకరించడమైంది.

2010 ఆగష్టు సంచిక కోసం వేచి చూద్దాం... ....





# మెహెర్ చాలీసా

| | | | |
|---|---|---|---|
| 1. | జయ బాబా జయ అంతర్యామీ | जय बाबा ! जय अन्तर्यामी !, | |
| | జయ అనంత జయ జగదాధారా | जय अनन्त ! जय जगदाधार ! | |
| | పూర్ణ బ్రహ్మ సనాతన స్వామీ | पूरण ब्रह्म सनातन स्वामी, | |
| | అఖిల విశ్వజన పరిపాలన జయ॥**జయ**॥ | अखिल विश्व के पालनहार !! | १ |
| 2. | సౌమ్యమూర్తి జయ- శుభపావన జయ | जय सौम्य मूर्ति! जय शुभ, | |
| | జగన్మంగళ- ప్రదాయకాజయ | पावन ! जय मंगलकारी! | |
| | భక్తజనుల ఏ- కైక ఆశజయ | भक्त जनन की आश एक, | |
| | జయ జయ - అనంత లీలాధారీ ॥జయ॥ | जय जय अनन्त लीलाधारी॥ | २ |
| 3. | యుగ మార్గదర్శి- మతపరిరక్షణ | युग के राही धर्म सिपाही, | |
| | తపశ్శక్తి భాం- డారీ హరి జయ | जय तप के भण्डार हरे ! | |
| | దర్శన మాత్ర సు - గతి సంధాయీ | दरस मात्र से गति सुधरै अरु, | |
| | పాప పుంజ పం- కక్షాళన జయ ॥జయ॥ | क्षार होंहिं अघपुञ्ज खरे॥ | ३ |
| 4. | నరుడవు నారా- యణుడవు నీవే | निराकारं साकार रूप, | |
| | నిరాకారుడవు- సాకారుడవును | जय नर- नारायण दोऊ ! | |
| | బాహ్యాంతరముల-స్వర్గమర్త్యపా | भीतर बाहर सरग पतारन, | |
| | తాళములన్లే- రెవరునినువినా ॥జయ॥ | तुम्हें छोड नहिं कोऊ॥ | ४ |
| 5 | భక్త తతికి 'జై-బాబా' నీవూ | भक्तन के जय 'बाबा ! जय- | |
| | బాబా జానుకు- మేర్వానువు గద | जय बाबाजान के 'मेहेरवान' ! | |
| | ఉపాసనికి- కోశాధికారివీ | उपासनी के भण्डारी जय | |
| | దివిజకోటి పం-కజదినేశుడువు ॥జయ॥ | है! सुर- कुल-पंकज भानु ॥ | ५ |
| 6 | సిద్ద సాధ్య జన- చక్రవర్తి జయ | सिद्ध जनन के शहंशाह, | |
| | దివ్య సనాతన జ్యోతీ- జయ జయ | जय दिव्य सनातन ज्योती! | |
| | నిర్వికార జయ- ధర్మమూర్తి జయ | निर्विकार जय धर्म मूर्ति! | |
| | శాంతినిదాన అ-ఖండ భూతి జయ ॥జయ॥ | जय शान्ति अखण्ड विभूती॥ | |

| | |
|---|---|
| 7 నిన్ను భక్తి ప్రే-మించెడి ప్రాణులు | तुम सम प्रीति करे से प्रानी, |
| నీవే యగుదురు- నిస్సంశయముగ | तुम समान हुइ जाहीं। |
| తొలగి పోవ జ-న్మలపాతకములు | जनम-जनम के पातक छूटें, |
| అంతముందు గాం- తురు నీసన్నిధి ॥జయ॥ | त मेहेरपद पाहीं ॥ ७ |
| 8. దురంతదుఃఖ ని- మగ్నమానవుల | व्याकुल मानव को हो तुम, |
| తరింపజేయగ- తరలివచ్చితివి | अब पार लगाने आये। |
| జాతి వర్ణమత- దేశ బేధముల | देश जाति अरु धर्म रंग का, |
| రూపుమాపుటకె- వేంచేసితివి ॥జయ॥ | भेद मिटाने आये ॥ ८ |
| 9. జగత్తునకు నీ-శక్తి చూపుటకు | जगती को दिखलाने शक्ती, |
| భక్తిమహిమ వ్యా- పింపజేయుటకు | भक्ती की फैलाने महिमा। |
| సత్యజీవనపు- గరిమతోడుగా | प्रकट हुये शीरींमाई से, |
| షిరీన్ మాయి గ-ర్భమున వెలసితివి ॥జయ॥ | सतजीवन की लेकर गरिमा ॥ ९ |
| 10 ఏమని పాడగ- లను నీ మహిమా | मै गाऊँ क्या तुम्हरी महिमा, |
| వశముగాదు వా- ణికి శేషాహికి | शेष शारदा पार न पाहीं । |
| అనంతుడవు నీ-మహిమ అనంతము | तुम हो अनन्त महिमा अनन्त, |
| అన్నితుదకు నీ-యందేలీనమగు॥జయ॥ | अन्त तुमहिं में सबहि समाही ॥१० |
| 11 ధర్మ సముద్ధర- ణార్థము ధరపై | मर्यादा के राखन हित तुम, |
| దశరథ సుతున- ట్లవ తరించితివి | मर्यादा पुरुषोत्तम बन आये। |
| దిగింత వ్యాప్త అ-నంతుడవయ్యును | होकर अनन्त व्यापी दिगन्त‘ |
| గైకొంటివి పరి-మిత బంధనమును ॥జయ॥ | मर्यादा मे बँधकर आये ॥ ११ |
| 12 మీరా 'గిరిధర-నాదర" నీవే | तुमहिं बने गिरधर मीरा के, |
| భక్త సూరదాస్-ప్రియ "శ్యామ్" నీవే | सूरदास के श्याम । |
| సరసి భగత్ "సా- మలియా" నీవే | नरसी के थे सामलिया तुम, |
| తులసిదాస్ కొలి-చిన "రామ్" నీవే ॥జయ॥ | तुलसीदास के राम ॥ १२ |
| 13 కేశవ హృదిలో- ప్రియతమ బాబా | 'केशव' के तुम प्रियतम बाबा, |
| వగుచు వెలసి విల-సిల్లుచునుంటివి | हिय में आन विराजे हो । |





| | |
|---|---|
| సేవకాళియొడ- కృపాదృష్టితో | अमित कृपादृष्टी सेवक पर, |
| వారి హృదయ మం-దిరముల నుంటివి ॥జయ॥ | मन-मन्दिर में राजे हो ॥१३ |
| 14 నిను స్పృశించి ఆ- జన్మపాపులును | तुमहिं परस जन्मन को पापी, |
| నేడు పాపము- క్తులు నగుచుండిరి | आज निहाल भयो रे । |
| నీ పావనపద- పంకజ సేవను | तुव पद - पंकज पाकर पावन, |
| తాపత్రయములు- దహించుచుండిరి॥జయ॥ | त्रय सन्ताप दह्यो रे ॥ १४ |
| 15 కోరబోను ప్రా-పంచిక విభవము | चाहूँ नहीं जगत का वैभव, |
| బుద్ధులు సిద్ధులు- వద్దు ప్రియతమా | ऋद्धि सिद्धि नहिं चाहूँ । |
| సిరులు సంపదలు- వస్తు వాహనాల్ | दुनियाँ दौलत माल खजाना, |
| తిరస్కరింతును- నిను పొందుటకయి ॥జయ॥ | तुमहिं पाय ठुकराऊँ ॥ १५ |
| 16 కోరుచుందునీ- సుందరమూర్తినె | चाहूँ सदा सलोनी मूरत, |
| చూచి చూచినే- చొక్కిపోవుదును | यहै देख हरषाऊँ । |
| నీ మూర్తిని ధ్యా- నింతు పాడెదను | इसको ध्याऊँ इसको गाऊँ, |
| నేబలియొదను- నీ మూర్తికె తుది ॥జయ॥ | इस पर बलि-बलि जाऊँ ॥ १६ |
| 17 వీనులు వింటే-విను నీ నామమె | श्रवण सुनैं तौ नाम तिहारो, |
| నాలుక నీగుణ- గానమె చేయును | रसना तुव गुण गावै, |
| మనసు జగత్ బం-ధనములు వదిలియు | छोड जगत के फन्दे मनुवाँ, |
| నిన్నొక్కని ధ్యా- నించుచు నుందును ॥జయ॥ | एक तुमहिं को ध्यावै ॥ १७ |
| 18 నిను వినాపరుల-కనజాలనియుటు | बसो मोर नैनन में ऐसे, |
| నివసింపుము నా-నేత్రయుగ్మమున | तुमहिं छोड नहिं और लखाई । |
| ఒక మెహరు నా- మమే స్మరియింతును | सुरति एक रट मेहेर नाम की, |
| వద్దుస్వామి నా-కితర నామములు ॥జయ॥ | दूजो और न साई ॥ १८ |
| 19 ఎపుడెపుడిల నీ- వవతరింతువో | जब जब जनम धरौं धरनी मे, |
| అప్పుడెల్ల నను-జన్మింపజేయుమా | सगुण रुप को पाऊँ । |
| సగుణ రూపమున- భక్తిగొల్చినే | सेवा भक्ती पूरी करके, |
| లీనమౌదు- నీ నిర్గుణమూర్తిలో॥జయ॥ | निरगुण माहिं समाऊँ ॥ १९ |

| | | | |
|---|---|---|---|
| 20 | భవచ్చరణ దా-సుడ నేనౌదును | मैं चरनन को दास तिहारो, | |
| | రాత్రి పగలు చర-ణములె స్మరింతును | निसदिन यहै मनाऊँ । | |
| | హే ప్రభు ఈ దీ- నుడు నీ సేవను | करो कृपा ऐसी ठाकुरजू, | |
| | ఎపుడు మరువనటు-కృప జూడుమయా ॥జయ॥ | तुव सेवा को पाऊँ ॥२० | |
| 21 | ఎప్పుడెప్పు డిల- అవతరించినా | जब जब धरनी माहिं तुम आओ, | |
| | పతితుల బ్రోచుట-మానకు స్వామీ | अधम उधारन स्वामी । | |
| | విస్మరింపకుము- వీనిని పతితుని | मोहिं अधम को भूल न जाना, | |
| | వీడెల్లప్పుడు- నీ అనుగామీ ॥జయ॥ | हौं तुम्हार अनुगामी ॥ | २१ |
| 22 | నినుగని భక్తిని- సేవింపగ ప్రతి | तुव सेवा भक्ती दर्शन हित, | |
| | అవతరణంబున- నరజన్మంబిడు | मैं हूँ नर तन पाऊँ । | |
| | ప్రభు! భవదీయ ప్ర-కాశము గాంచియు | पाइ प्रकाश तुम्हारो प्रभुवर, | |
| | మురిసిపోదు నీ-మాయాలీలకు ॥జయ॥ | लीला देख जुडाऊँ ॥ | २२ |
| 23 | తులసిదాసు భ-క్తిని వాంఛింతును | तुलसी की मैं पाऊँ भक्ती, | |
| | మీరా తన్మయ- తను కాంక్షింతును | मीरा की वह मस्ती पाऊँ। | |
| | గజ్జెలు ఘల్లున- నటియింతును నీ | झूम-झूम कर नाचूं सन्मुख, | |
| | సముఖ మందు ప్రే-మాశ్రులు | प्रेम के आँसु वहाऊँ ॥ | २३ |
| | గురియుచు ॥జయ॥ | | |
| 24 | తను మన స్సుఖే- ఛ్చారతి విడచీ | भूल जगत सुध तन मन हू, | |
| | ధ్యానింతును శ్రీ- చరణాబ్జమ్ములు | श्रीचरण टेक रह जाऊँ । | |
| | నాకు సాధ్యుడవు- అరాధ్యుడవును | तुम्हीं साध्य आराध्य बनो मम, | |
| | నీవే ఇతరము- నెరుగనుదేవా ॥జయ॥ | और कछू नहिं चाहूँ ॥ | २४ |
| 25 | నీ లీలలు ని- త్యము పాడుటకై | सूरदास की पाऊँ रसना, | |
| | సురాదాసు రస- నను వాంచింతును | लीला तुव नित गाऊँ । | |
| | అబలుడనని కేల్-వదలి పోతివో | निबल जान जो बाँह छुडाओ, | |
| | బంధింతును హృత్- పంజరమందున॥జయ॥ | हिये बाँध रह जाऊँ ॥ | २५ |
| 26 | అబ్బిన నాకు క-బీరు శాంతగుణ | कबीरदास की मिलै फकीरी, | |
| | మగమ్ములేపుడు- నిన్ను రేబవలు | निसदिन अलख जगाऊँ । | |
| | శరీరమను దు-ప్పటిని జాగ్రత్తగ | जतन जतन से ओढ चदरिया, | |
| | నుంతు యధాగతి - మాయగనీయను ॥జయ॥ | जस की तस धर जाऊँ ॥ | २६ |





| | | | |
|---|---|---|---|
| 27 | తనుత్యాగమే- జేసితె నీకై | देह तजौं तौ काज तिहारे, | |
| | చేసి జటాయు- స్థితిని పొందెదను | गती जटायू पाऊँ । | |
| | శాంతిమయా! నీ - ఒడిలభించి నీ | शान्तिमयी तुव गोद मिले, | |
| | చిన్మయ ధామము- చేరుకొందును ॥జయ॥ | फिर धाम तिहारे जाऊँ ॥ | २७ |
| 28 | నీ కృప తరించి- రహల్య-గణికయు | शबरी के मैं बेर खिलाऊँ, | |
| | తరించి రజామి- ళుడు- సద్నాయును | साग विदुर का लाऊँ । | |
| | రామ నామమును - మరా- మరాయని | खाओ प्रभुजी उसी प्रेम से, | |
| | వల్లించిన వా-ల్మీకి తరించెను ॥జయ॥ | वारी तुम पर जाऊँ ॥ | २८ |
| 29 | అలాంటి భాగ్యమె- కలుగు గాక! నా | तरी अहिल्या गणिका सदना, | |
| | కయ్య! ఒకే ఒక - వరమిడు చాలును | तरेउ अजामिल भागी । | |
| | గుహుడ నౌచు నీ- చరణోదకములు | वाल्मीकि हू पार भये, | |
| | గొనిపొందెదనే- నిత్యానందము | जिन 'मरा-मरा' रट लागी ॥ | २९ |
| 30 | ద్వారముకడ నే- పహరా గాతును | ऐसहि भाग्य मिले मोहिं बाबा, | |
| | రాత్రి పగలు గ - స్తీలు తిరిగెదను | एक यहै वर चाहूँ । | |
| | హనుమలాగు పరి- చర్యలు చేతును | बन निषाद चरणोदक पाऊँ, | |
| | నిత్యము కోరుచు- నీదర్శనమునె ॥జయ॥ | युग-युग हेतु जुडाऊँ ॥ | ३० |
| 31 | దేవదనుజ మా-నవ ఋషీశ్వరులు | डयूढी का मैं बनूँ पहरुवा, | |
| | వేచియుండ్రి నీ- ద్వార దేశమున | निसदिन गश्त लगाऊँ । | |
| | నారదముని మహ-తీ సహితుండయి | अन्जनि सुत सम करूँ चाकरी, | |
| | పాడుచుండె నీ- పావన నామము ॥జయ॥ | तुव दर्शान नित पाऊँ ॥ | ३१ |
| 32 | నీవే బ్రహ్మవు- నీవే విష్ణువు | देव दनुज मानव ऋषि मुनि सब, | |
| | నీవే శివుడు- నేనెఱుంగుదును | द्वार तिहारे आवैं । | |
| | నీవు పురందరుడవు- బృహస్పతివి | नारदमुनि वीणा से पावन, | |
| | త్రిభువన నాధుడ- వు ముమ్మాటికిని ॥జయ॥ | नाम तिहारो गावैं ॥ | ३२ |
| 33 | సృష్టిస్థితి లయ- కారీ జయ జయ | तूही ब्रह्मा तूही विष्णु, | |
| | త్రిభువన జన పరి-పాలా జయజయ | शिव अनादि तूही मैं जानूँ । | |
| | దీనబంధు జయ- దయాసింధుజయ | तूही इन्द्र बृहस्पति तूही, | |
| | భక్త జనత అవి- నా భావా జయ ॥జయ॥ | त्रिभुवननाथ तुम्हीं को मानूँ ॥ | ३३ |

| | |
|---|---|
| 34 ప్రేమ మూర్తి జయ- శాంతి మూర్తి జయ | जय सृष्टी के कर्त्ता  धर्ता, |
| దివ్యమూర్తి జయ- హే బాబా | जय प्रातिपालक  त्रिभुवन के । |
| పతితపావనా- భక్తవరద జయ | दीनबन्धु हे दयासिन्धु । |
| శక్తి పుంజ జయ- హే బాబా ॥జయ॥ | जय भक्त तुम्हारे तुम भक्तन के॥ ३४ |
| 35 పతితోద్ధారణ- విపద్విదారణ | जय प्रेम मूर्ति।  जय शान्तिमूर्ति, |
| తేజో రాశీ- అవినాశీ జయ | जय दिव्यमूर्ति हे बाबा |
| పావన మూర్తీ- ధర్మస్వరూపా | जय पतितपावन  भक्तवत्सल । |
| ప్రతి దేహాంతర- వాసీ జయ జయ ॥జయ॥ | जय शक्तिपुन्ज हे बाबा ॥३५ |
| 36 చేతులు మోడ్చియు - చేతువినతినా | जय अधम- उधारन विपद- विदारन, |
| హృదయ మందిరము - వదలకుండునటు | तेज पुज्ज अविनाशी । |
| కనికరించునను - కరుణా సింధో | पावन मूर्ति पूर्ण मर्यादा, |
| నీవే శరణం - టిని గాదా ప్రభు ॥జయ॥ | जय घट-घट के वासी ॥ ३६ |
| 37 స్థిరత గనుత! నా- శ్రద్ధాభక్తులు | ऐसी कृपा होइ मो ऊपर, |
| రగులుగాత! నా- ప్రేమ జ్వాలా | विनय करौ कर जोरी । |
| మండి మండి యట- భస్మ మౌదునపు | मन- मन्दिर मम छोड न जाना |
| డారిపోవు ఆ- పావన జ్వాలా ॥జయ॥ | शरण पडा हूँ तोरी ॥ ३७ |
| 38 భస్మమైరియే- జ్వాలను సాధులు | अटल रहे मम श्रद्धा भक्ती, |
| ఏ జ్వాలను ప్ర-హ్లాదున కొసగితో | अटल रहे यह प्रेम की ज्वाला । |
| నగమునుండి పడ- సిగపువు వాడదు | जरत-जरत यामे जर जाऊँ, |
| మంటలలో పడ- అంటలేదు సెగ ॥జయ॥ | बुझे तभी यह पावन ज्वाला ॥ ३८ |
| 39 అబ్బును నాకు- ధ్రువా చలనిష్ఠా | जो ज्वाला प्रहलादहिं दीन्हीं, |
| ఏ నిష్టకు సా-క్షియైధ్రువతారా | भनैं सन्त सब कोई । |
| ప్రపంచ మంతయు-వదలిపోవనా | गिरि से गिरेउ अग्नि में डारेउ, |
| కమరుగాక! నీ-అమర సమైక్యము ॥జయ॥ | साँच को आँच न होई ॥ ३९ |
| 40 బాబా భక్తుడు- కేశవ నారా | ध्रुव सम निष्ठा अलच मिले. |
| యణ హిందీ భా-షను రచించిన | जिन साक्षी है ध्रुवतारा। |
| మెహెర్ చాలీ-సా తేనిగించెను | अमर मिलन  हो प्रियतम तुमसे, |
| కోటయ సద్భ-క్తుల పదరేణువు॥జయ॥ | छूटे यह जग सारा ॥ ४० |





# మౌనంలో మెహెరాబాద్

- మల్లాది కృష్ణానంద్

జూలై నెల, వర్షాకాలం, మెహెరాబాద్- పచ్చని మొక్కలతో, కళకళలాడుతూ ప్రశాంతంగా ఓ స్వర్గసీమలా వుంది.

మౌన వార్షికోత్సవాన్ని మెహెరాబాద్‌లో జరుపుకోవాలని పలుప్రాంతాల నుండి ఎందరో బాబా ప్రేమికులు విచ్చేశారు.

అందులో తెలుగువారు, మహిళల సంఖ్యనే అధికమని చెప్పాలి.

జూలై 10, మౌనం పాటించే రోజున  మహిళలు రంగు రంగుల పట్టు చీరలతో పండుగ వాతావరణం కలిగించారు. ముఖ్యంగా ధర్మవరం నుండి వచ్చిన ముదితలు స్థానిక చేనేత మగ్గాలపై నేసిన పలు రంగుల ధర్మవరం పట్టు చీరలు ధరించారు. పురుషులూ చాలామంది క్రొత్త బట్టలు వేసుకున్నారు. కొందరు ధవళ దుస్తులు ధరించారు.

జూలై 10 ఉదయం 11,12 గంటల మధ్య రెండు విడతలతో అవతారుని చలన చిత్రాన్ని ప్రదర్శించారు.

జూలై 9న, తిరిగి 11వ తేదీన ఏడు ట్రస్టు బస్సుల్లో బాబా  ప్రేమికుల్ని మెహెరాజాద్‌కు తీసుకెళ్ళారు.

అయితే, బాబా సమాధి దర్శనం దగ్గర, మెహెరాజాద్‌లో, డి-హాస్టలు భోజన, ఫలహారాలకు, అన్నిచోట్లా పెద్ద క్యూలు కన్పించాయి.

డి-హాస్టల్‌లో మచిలీపట్నం సెంటర్ తరఫున శ్రీ తాడేపల్లి బసవయ్య గారి కుటుంబీకులు విచ్చేసిన బాబా ప్రేమికులందరికీ భోజన, ఫలహారాలు ఏర్పాటు చేశారు.

జూలై 9న ట్రస్టు  ఛైర్మన్ భావూజీ బాబావారి సందేశాలపై ప్రసంగించారు.

ఇటీవల 45 రోజులపాటు అమెరికా వెళ్ళిన భావూజీ, జూలై 5న అహ్మద్‌నగర్‌కు తిరిగి వచ్చారు.

అమెరికా పర్యటనలో ఆయన స్వల్ప అస్వస్థతకు గురయ్యారన్న సంగతి పాఠకులకు తెలుసు. ఆ రూపేణా భావూజీ కొంత నీరసంగా కనిపించారు.

ఈ దఫా ఆంధ్రా  రెస్టు హౌసు పూర్తి స్థాయిలో 150 మందికి చక్కని ఆతిథ్యం ఇచ్చింది. వీరిలో చాలామంది వృద్ధులు.  వయస్సు మీరిన వారూ వున్నారు. ఎలాంటి దుమ్ము, ధూళీ లేకుండా, చక్కని వసతులతో,  ప్రశాంత,  పరిశుభ్ర వాతావరణంలో, మరింత చక్కని ఆధ్యాత్మిక చింతనలో ఇక్కడ బాబా ప్రేమికులు సేదతీరారు.

రానున్న రోజుల్లో ఆంధ్రా భవన్ పలు ఇతర రాష్ట్రాలవారికి ఆదర్శం, మార్గదర్శకం కాగలదని మా అభిభావన.

కాగా ఆంధ్రా హౌసు నిర్మాణంలో చేసిన ఆర్థిక రుణాలు పూర్తిగా తీర్చివేసేందుకు బాబా ప్రేమికులందరూ తమ వంతు సహకరించాల్సిన అవసరం వుంది.

బాబా సమాధికి చాలా దగ్గరగా వున్న ఆంధ్రా రెస్ట్ హౌసు తీవ్ర ఎండాకాలంలో దప్పికగొన్నవానికి చల్లని మంచినీళ్ళు ఇచ్చినట్లు, తమకు చక్కని అనువైన ఆసరా కల్పించిందని, వయస్సులో పెద్ద వాళ్ళు చాలామంది కార్యనిర్వాహకుడైన శ్రీ వై.ఎస్.రావును అభినందించారు.

ఇదిఇలావుంటే ఆఖరి నిముషంలో ముందస్తు సమాచారం ఇవ్వక మెహెరాబాద్ డి-హాస్టలుకు విచ్చేసిన ప్రేమికులు ఎప్పటిలాగానే కొంతమేర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.

ట్రస్టు సభ్యులు శ్రీ జాల్.పి.దస్తూర్ అనే మాటల్ని మౌనంగా భరించారు.

జూలై 10 వ తేదీ తర్వాత శ్రీ తిరుపతి శర్మ, విశాఖపట్నం,

శ్రీ ఆంజనేయులు, నేరేడ్‌మెట్, సికింద్రాబాద్ స్వల్ప అస్వస్థతకు గురయ్యారు.

వీరిని ఆహ్మద్‌నగర్‌లోని కార్పోరేటు ఆసుపత్రిలో చికిత్సకై చేర్పించారు.

దగ్గర్లోనే వున్న బాబా ప్రేమికులు వారికి అన్ని విధాలా తగిన సహాయం అందించారు.

రెండ్రోజుల చికిత్సానంతరం వారిని డిశ్చార్జి చేశారు.

మొత్తం మీద మెహెరాబాద్‌లో మౌన వార్షికోత్సవం బాబా ప్రేమికులందరితో సందడిగా, వైభవంగా జరిగింది.

**ప్రేమికులందరికీ బాబా తన దివ్య దర్శనం ఇచ్చారని సమాచార భోగట్టా.**

❀

## ఆలోచించాల్సిందే..

తాడేపల్లిగూడెం బాబా సెంటర్ ప్రేమికులు మౌన వార్షికోత్సవమైన జూలై 10నాడు స్థానిక బాబా సెంటర్‌లో మౌనంగా బాబా నామస్మరణలో గడిపారు. మౌనంలో లేని బాబా ప్రేమికులు భజన గీతాలాపన, బాబా సందేశాలపై ప్రసంగాలు చేశారు.

మౌన వార్షికోత్సవంనాడు స్థానిక బాబా ప్రేమికులందరూ మెహెరాబాద్‌కు వెళ్ళడం కంటే, బాబా జన్మదిన వేడుకల మాదిరి ఆయా బాబా సెంటర్లలోనే బాబా నామస్మరణలో గడపడం మంచిదని అభిప్రాయపడుతున్నట్లు కార్యదర్శి డా. విజయసారథి ఒక ప్రకటనలో తెలిపారు.





## తెట్టెకుంట 8 వ వార్షికోత్సవం

తెట్టెకుంట బాబా సెంటర్ 8 వ వార్షికోత్సవం 26.6.2010, శనివారం వైభవంగా జరిగింది. స్థానిక బాబా సెంటర్ నిర్వాహకులు శ్రీ దుగ్యాల ప్రభాకర్ ఆధ్వర్యంలో ప్రేమిక సహవాస్ నిర్వహించారు.

తెట్టెకుంటలో బాబా సెంటర్‌ను చిన్ని గుట్టపై నిర్మించారు.

స్థానికులు ఈ సెంటర్‌ను అపర మెహెరాబాద్‌గా పిలుస్తారు.

ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సహవాస్ కార్యక్రమంలో శ్రీ బి. రామక్రిష్ణయ్య, శ్రీ ప్రసాద్ రాజు, శ్రీ పి.యస్.కె. శర్మ, శ్రీ బాలయ్య, తదితరులు ప్రసంగించారు. శ్రీ రాజమల్లయ్య, సిరిసిల్ల కార్యక్రమాన్ని నిర్వహించారు. శ్రీ పందుగ రమణ బృందం, అలాగే సిరిసిల్ల, కరీంనగర్, కంకల్ బాబా సెంటర్‌ల ప్రేమికులు భజన గీతాలు ఆలాపించారు.

**- సంచారి**

## న మే భక్తః ప్రణశ్యతి

**- రమణమూర్తి, రాజాం,**




"న మే భక్తః ప్రణశ్యతి" పుస్తకములో శ్రీ కృష్ణానంద్ పొందుపరచిన 50 మంది ప్రేమికుల జీవిత విశేషాలు ఎంతో ఆసక్తికరముగా వున్నవి.

కొంతమంది గురించి వినడమేగాని, నిజానికి వారి గురించి ప్రేమిక లోకానికి తెలియని వారు ఎందరో వున్నారు. అటువంటి వారికి ఈ పుస్తకముద్వారా ఆ ప్రేమికుల జీవిత విశేషాలను, వారి అనుభవాలను ప్రేమికలోకానికి తెలియజేయుటలో వీరి కృషి శ్లాఘనీయము. వీరు చేసిన కృషికి మా హృదయపూర్వక జైబాబాలు. కృతజ్ఞతలు. అందరూ సులభముగా చదివి అర్థము చేసుకొనుటకు వీరు చేసిన కృషి అభినందనీయము. ఇంకా ఇలాంటి గ్రంథాలను మీతో వ్రాయించి ప్రేమికలోకానికి అందజేయుటకు మీకు అవతార్ మెహెర్‌బాబా అవకాశాన్ని కల్గించాలని కోరుకుంటూ.... భవదీయ.

# వర్ని సెంటరు ఏడవ వార్షికోత్సవం

**- వి.ఆర్.కే. శాస్త్రి, సికింద్రాబాద్.**

అవతార్ మెహెర్‌బాబా వర్ని సెంటర్ ఏడవ వార్షికోత్సవ ప్రేమిక సహవాస్, ఆదివారం 13.06.2010. ఉదయం 9.30 గం॥లకు అవతార్ మెహెర్ బాబా వర్ని సెంటరులో ఘనంగా జరిగింది. మెహెర్‌బాబా చిత్ర పటానికి సో॥ ఎన్.హనుమంతరావు పుష్పమాల వేసి కార్యక్రమం ప్రారంభించారు. సో॥ ఆంజనేయులు ధుని వెలిగించారు. సో॥ ఎమ్.మల్లిఖార్జునరావు బాబా సప్తవర్ణ పతాకావిష్కరణచేసారు.

10 గంటలకు నమో మెహెర్‌బాబా సంకీర్తనతో సహవాస్ కార్యక్రమం మొదలైంది. తాతబాబు (నర్సంపేట), గాంధి (కాకినాడ), వివిధ బాబా సెంటర్లవారి బాబా గీతములు ప్రేమికులను బాగా అలరించాయి.

సో॥ ఎన్.హనుమంతరావు, ఎమ్.మల్లిఖార్జునరావు, ఎమ్.పన్నగేశ్వరరావు, తోట నాగేశ్వరావు చేసిన బాబా ప్రసంగములు ప్రేమికులను ఎంతగానో ఆకట్టుకున్నాయి.

ఈ సహవాస్‌కు హాజరైన నాలుగు వందల మంది ప్రేమికులలో సుమారు మూడు వందల మంది మహిళా ప్రేమికులే ఉండడం విశేషం.

వర్ని సెంటర్ సెక్రటరి సో॥ నాగరాజు వందన సమర్పణ చేశారు. మధ్యాహ్నం 2 గంటలకు బాబా ప్రార్థనలు చేసి, హారతి యిచ్చిన తరువాత ప్రేమ విందుతో కార్యక్రమం ముగిసింది. సో॥ జనార్ధనరావు (నిజామాబాద్) ఈ సహవాస్ కార్యక్రమాన్ని చక్కగా నిర్వహించారు.

# వివాహం

శ్రీమతి సోమిడి క్రిష్ణవేణి, లక్ష్మణ్‌రావు గార్ల ఏకైక పుత్రుడు, చి॥ భగీరథ్ రావు వివాహము చి॥ల॥సౌ॥ జాహ్నవితో, రాజ్యలక్ష్మి గార్డెన్స్, సాయినాథ్ రెడ్డి హాస్పిటల్ ఎదురుగా, గోదావరిఖని, కరీంనగర్ జిల్లాలో 18.06.2010, శుక్రవారం ఉదయాత్పూర్వం గం॥ 04.12 ని॥లకు జరుపుతున్నట్లు ఆహ్వానం పంపారు.

# వివాహం

శ్రీమతి కందుకూరి హేమలత, శ్రీ రమేశ్ గార్ల ఏకైక పుత్రిక చి॥ల॥సౌ॥ రజిత వివాహము చి॥ శివకుమార్‌తో, పార్శి రాములు కళ్యాణమండపము, కామారెడ్డి, నిజామాబాద్ జిల్లాలో 30.06.2010, బుధవారం ఉ॥ 08.06 ని॥లకు జరుపుతున్నట్లు ఆహ్వానం పంపారు.





# మెహెరైక్యము

మెహెర్‌శ్రీ బాలగోపాల భాస్కరరాజు గారి బుర్రకథ బృందంలో కథకుడు, ప్రధాన పాత్రధారి మెహెర్‌శ్రీ పారేపల్లి సత్యం (గోపాలపురం) అనారోగ్య కారణంగా నిర్యాణం చెందాడు. ఈయన శ్రీ భాస్కరరాజు నాయకత్వంలో ఆంధ్ర, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్ రాష్ట్రములలో ప్రదర్శించిన కథలలో ప్రధాన పాత్రధారి (కథకునిగా) వ్యవహరించాడు.

శ్రీ సత్యం మధుర గాయకుడు. అవతార పురుషుని సన్నిధానంలో జరిగిన రెండు కథలలో నటించి, బాబా యొక్క మన్ననలను పొంది ఆయనచే ఆశీర్వదించబడిన ధన్యజీవి.బాబా సన్నిధానంలో కథలు జరిగినప్పుడు ప్రేక్షకులుగానున్న పాశ్చాత్య బాబా ప్రేమికులు చూచి, మెచ్చుకొని ఆతని గాత్ర మాధుర్యమును గురించి బాబా సాహిత్యములో వ్రాశారు. 2008 జనవరి 31 అమరతిథి నాటికి జరిగిన ప్రదర్శనలు 308.బాబా సన్నిధానంలో భజన బృందాలు పాటలు పాడేవారు. బాబా ఒకసారి సత్యంతో ఇలా అన్నారు. **"సత్యం! నీ గొంతు బాగుంటుంది.ఈ రోజు హారతి నీవు పాడు" అన్నారు. ఇది బుర్ర ఉన్న వారికే బుర్రకథ అని చమత్కరించారు బాబా.** శ్రీ భాస్కరరాజు నాయకత్వంలో అవతారుని చరిత్రలో తాను ఇవ్విధముగా చరిత్రను సంపాదించుకొన్న అదృష్టవంతుడు సత్యం.వేసవి దర్శనములలో పూనా గురుప్రసాద్‌లో ఒకసారి, బాబా తాను తిన్న ఎంగిలి ప్రసాదమును బుర్రకథ పాత్రదార్లు ముగ్గురికి తినిపించారు. అదిగాక వీరందరికీ గురుప్రసాద్‌లో మండలితోపాటు విందును ఏర్పాటు చేశారు బాబా.

ఏమైనా బాబా చరిత్రలో తాను చరిత్రను సంపాదించుకొన్న పుణ్యమూర్తి సత్యం. **సత్యం జన్మసార్థకమైనది.** **-బాలగోపాల భాస్కరరాజు**

# – శ్రీకాకుళంలో మెహెర్ దర్బార్

బాబా సెంటర్‌లో నూతన ప్రాంగణం **మెహెర్ దర్బార్**ను బాబా ప్రేమికులు శ్రీ కె.ఎస్. ప్రసాదరావు దంపతులు జూన్ 6న ప్రారంభించారు. ముఖ్య అతిధిగా రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి శ్రీ ధర్మాన ప్రసాద రావు విచ్చేసారు. హైదరాబాద్‌లోని ఖోజాగూడాలో మెహెర్‌బాబా నిర్వహించిన **మనోనాశ్ కార్యక్రమ** ప్రాంతాన్ని **పుణ్య స్థలంగా** ప్రకటించేందుకు తాను కృషి చేస్తానని మంత్రి హామీ ఇచ్చారు. ముందుగా, స్థానిక మున్సిపల్ ఛైర్ పర్సన్ శ్రీమతి పద్మావతి సప్తవర్ణ పతాకాన్ని, బాబా చిత్రపటాలను శ్రీ బి. రామక్రిష్ణయ్య, శ్రీ ప్రసాద్ రాజు, శ్రీ యస్.వి.సత్యనారాయణ అవిష్కరించారు. అనంతరం పేదలకు అన్నదానం జరిగింది.



# అవతార్ మెహెర్‌బాబా జీవితచరిత్ర

ఆంగ్ల మూలం: - భావూ కల్చురీ, లార్డ్ మెహెర్, వాల్యూం-3 (1925-29) - తెలుగుసేత: మల్లాది రామారావ్, న్యూఢిల్లీ

*(గత సంచిక తరువాయి)*

ఆలీ అక్బరు సంగతి తీసుకోండి.

భగవత్ ప్రేమాగ్నిలో చిక్కుకొన్నాడు. ఆ తపన, ఆ తాపం భరించలేకపోతున్నాడిప్పుడు. అందుకనే నాకు దేముడు గీముడు వద్దు అంటున్నాడు. ఈ మంట భరించలేకపోతున్నాను. కాస్తంత వూరట కల్గించమని ప్రాధేయ పడుతున్నాడు. ఆలీ ప్రేమాగ్నిని నేను ఆర్పేయవచ్చు. కానీ అలాచేయను.

ఎందుకో తెలుసా?

అతని మంట ఆర్పటం అంటే, అతగాడి స్పృహ తప్పించాలి.

ఇదొక అచైతన్యావస్థ. మంటకీ వెలుతురికీ మధ్య దశ ఇది.

వెలుతురు కావాలీ అంటే మంటని భరించాలి. వెలుతురు కనపడగానే మంట బాధ ఎగిరి పోతుంది. ఇహ కష్టాలు, బాధలు వుండవు. వేదన వుండనే వుండదు.

పశ్చిమ దేశాల నుంచి, రుస్తుం ఎవర్ని తీసుకువస్తాడో చూద్దాం.

కొత్త పిల్లలు వచ్చాక ఇక్కడ వాతావరణంలో మార్పు వస్తుంది.

జనవరిలో లాగ వుండదు. ప్రేమాగ్ని కణాలు ఎగసిపడవు. భగవత్ప్రేమావిష్కరణ మరో రకంగా వుంటుంది. కొత్త పిల్లలకీ ప్రేమ, వెలుతురులకీ లంకె ఆలీ, అతని చలవవల్ల వీరు ప్రేమాగ్ని జ్వాలల్లో పునీతలు కానక్కర్లేదు. అంతరదృష్టిలో వెలుతురు దర్శనమిస్తుంది, అని బాబా వారు శెలవిచ్చారు.

రెండు మూడు రోజులు పోయాక కొత్త ఆంక్ష విధించారు.

వచ్చే రెండు నెలల పాటు పిల్లల్ని చదువుపై దృష్టి పెట్టమన్నారు.

ఆశ్రమం స్కూల్లో చేరినప్పుడు అరమరికలు లేకుండా ఆటలు ఆడేవారు కదా.

మళ్ళీ అలానే ఆడండి అని చెప్పారు.

భగవత్ప్రేమ వ్యక్తీకరణకు అనుమతించనని స్పష్టంచేశారు

మార్చి 25వ తేదీ ఆదివారమయింది.





ఆ రోజుకి వో విశిష్టత లభించింది. ఆ వేళ ప్రేమాశ్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు.

మెహెరాబాద్ కొండపైన, బాబావారి గొయ్యిగది దగ్గరగా ప్రేమాశ్రమం ఏర్పాటు చేశారు. బిల్డింగ్ అంటూ ఏదీ కట్టలేదు కాని, పిల్లలు వుండటానికి తగిన వసతి కల్పించారు. మెహెరాశ్రమంని వాటర్ టాంకి కాంపౌండ్ నుంచి కదల్చలేదు.

ప్రేమాశ్రమం పిల్లలకి కొంత స్వేచ్ఛనిచ్చారు.

మీకు ఎప్పుడు చేయాలనిపిస్తే అప్పుడు ధ్యానం చేయవచ్చన్నారు. రోజులో ఎప్పుడయినా ధ్యానం చేయండి. అయితే వొంటరిగా వుంటేనే సుమా అన్నారు. సాయంత్రం ధ్యానానికి కూర్చోకండి. హాయిగా ఆడుకోండి అని చెప్పారు.

ఆటలయ్యాక, బాబాతో కాస్సేపు గడపవచ్చు వాళ్ళు.

అది ఏలాగ?

బాబా సాయంకాలం అటూ ఇటూ కొండపై పచార్లు చేస్తారుగా, అప్పుడు వాళ్ళు కూడా బాబా వెంట సరదాగా వెళ్ళవచ్చు. అవతారునితో పాఠాలు చెప్పించుకోవటంతోనే వీళ్ళు అదృష్టవంతులని ఇంతవరకూ అనుకొన్నాం. అవతారునితో వ్యాహ్యాళికి కూడా వీళ్ళు వెళ్ళేవారన్నమాట.

ప్రేమాశ్రమ చిన్నారులు ఎంత అదృష్టవంతులో కదూ!

ప్రేమాశ్రమం తెరిచిన నాలుగు అయిదు రోజులకి పిల్లల ప్రవర్తనలో మార్పు వచ్చింది.

అది మార్పు కాదు. వో వింత ప్రవర్తన. ఎంత వింతగా ప్రవర్తిస్తున్నారో చెప్పలేము.

ఒకడు తన చేతులు తానే కొరుక్కొంటే, ఇంకొకడు తన బట్టలు చింపుకోసాగాడు. ఒకరు గొంతెత్తి ఏడిస్తే, ఇంకొకడు భయపడిన వ్యక్తిలా పరుగెత్తే వాడు. బాబా రమ్మని పిలిచిన దగ్గరికి వెళ్ళటం లేదు. ఒకోసారి బాబా మాటని లక్ష్యపెట్టడంలేదు. వీళ్ళకీ అవిధేయత ఎలా వచ్చిందో తెలీదు.

ఆఘా ఆలీ కూడా మారిపోయాడు. పెద్దల పట్ల గౌరవం చూపడంలేదు. బాబాతో

కూడా ఒకటి రెండుసార్లు దురుసుగా ప్రవర్తించాడు.

కాసేపయ్యాక 'పొరపాటయ్యింది క్షమించు బాబా' అన్నాడనుకోండి.

బాబా చాలాసార్లు చెప్పి చూశారు. అల్లరి చేయకండి అన్నారు. కోతి పనులుచేస్తున్నా భరించారు. అల్లరి శృతిమించుతున్నా సహించారు.

కానీ పిల్లలికి యిదేమీ పట్టనట్లుంది,

ఒకసారి ఏమి చేశారో తెలుసా? ఆనందం హద్దులు దాటినట్లుంది.

బాబా నల్ల కోటుని చింపేసారు. ఈ కోటుని బాబా ఆరేళ్ళుగా వేసుకొంటున్నారు. పాతది అయింది బాబా ఇంకో కోటు వేసుకో అని మండలి వారు ఎంతగా ప్రాధేయపడ్డా పట్టించుకోలేదు. చిరుగు పడిన ప్రతిసారీ ముక్క వేసి కుట్టించేవారు. అందుకనే ఈ కోటు చూసేవారికి అతుకుల బొంతలా కన్పించేది. అతుకులు వుంటేనేం,

బాబాకి ఎంతో ఇష్టమయినదీ కోటు మరి.

అటువంటి కోటు పిల్లల చేతిలో బ్రతకలేదు.

బాబాని వో రోజు రిక్షాలో కూర్చోపెట్టి త్రిప్పారు. కొంతమంది బండిని లాగితే ఇంకొందరు వెనకనుంచి త్రోశారు. ఈ పిల్లల్లో ఉత్సాహం గెంతులు వేసింది. రిక్షా పరుగులు తీసింది. పల్టీకొట్టింది. బాబా క్రింద పడ్డారు. వొళ్ళంతా గీసుకు పోయింది. అదేమన్నా తారు రోడ్డా ఏమన్నానా? మట్టి, రాళ్ళు ఎక్కడ చూసినా ఆ దారిన మరి.

ఇలా ఈ ప్రకారంగా మార్చి నెల ముగిసింది.

పిల్లలు వింతగా ఎందుకు ప్రవర్తిస్తున్నారో అంతుచిక్కలేదు ఎవరికీ.

ఏప్రిల్ ఒకటవ తేదీన అందరికీ ఈ వేళ ఏదో గమ్మత్తు జరుగుతుందేమోననిపించింది. ఈ భావన ఎందుకు వచ్చిందో తెలీదు. వొకసారి మనస్సుకి అలా అనిపిస్తుంది అంతే. మాటలకి అందని భావన అది. మీ మనస్సులో మాట నిజం కాబోతోంది. అని బాబా చెప్పకనే చెప్పారు

ఉదయం ఎనిమిదింబావునుంచి మెహెరాబాద్ కొండపై పచార్లు మొదలుపెట్టారు. చెప్పులు కూడా వేసుకోలేదు.

ఏమిటీ వింత? చెప్పులు లేకుండా పచార్లు చేస్తున్నారేమిటి ? అనుకొన్నారందరూ.

బాబా కారణం లేకుండా ఏ పనీ చేయరు కదా.

ఆనాటి కారణం కొంచెం ఎండ ఎక్కేసరికి తెలిసి వచ్చింది.

సరిగ్గా పదకొండున్నరకి హజరత్ బాబాజాన్ వచ్చింది. బాలికల పాఠశాల దగ్గర బాబాజాన్ కారుదిగింది.

ఆ పాఠశాలని బాబాజాన్ పేరిట పెట్టి నడుపుతున్న సంగతి పాఠకులకి తెలుసు కదా.





ఎప్పుడూ పూనా వదిలి వెళ్ళని బాబాజాన్ మెహెరాబాద్‌లో ప్రత్యక్షం కాగానే అందరూ ఆశ్చర్యపడ్డారు.

వో వారం రోజుల నుంచి బాబా గురించి మాట్లాడుతోందట **'నా పిల్లవాడి వూరికి'** వెళ్ళాలనివుంది, అని అంటోందిట.

మెహెరాబాద్‌లో బాబాని కలవాలంటే అదేమి అంత ఆషామాషీ పనికాదు.

మెహెరాబాద్‌లో అడుగు పెట్టాక, బాబాని దర్శించాలని ఇక్కడి మానేజర్‌కి చెప్పాలి.

అతగాడు బాబాకి వో చీటీ పంపుతాడు. వచ్చిన వ్యక్తి పేరు, ఎక్కడి నుంచి వచ్చిందీ వ్రాసిన ఆ చీటీ కొండ పైకి వెడుతుంది.

అక్కడ బాబా చీటీ చూడరు. ఆయన దగ్గరవున్న వ్యక్తి చదివి వినిపిస్తాడు.

ఆ వచ్చినవారు అదృష్టవంతులయితే బాబా దర్శనం లభిస్తుంది, లేకపోతే లేదు.

కొండ క్రిందనుంచి దర్శనార్థుల పేరు వ్రాసిన చీటీ పంపే పని రుస్తుంది. అతనే కదా మెహెరాబాద్ మానేజరు. ప్రస్తుతం ఇక్కడలేడు ఇంగ్లాడుకి వెళ్ళాడు కదా.

అతను వచ్చేవరకు అతని బాధ్యతలని పాద్రీకి అప్పగించారు.

బాబాజాన్ మెహెరాబాద్‌లో కాలుపెట్టగానే పాద్రి కొండపైకి చీటీ పంపాడు.

ఆ చీటీలో ఏం వ్రాశాడో తెలుసా?

**తేదీ –** ఏప్రిల్ 1, 1928

**పేరు–** హజరత్ బాబాజాన్

**అడ్రస్ –** పూనే,

బాబాజాన్ రాక కబురు బాబా చెవిని పడింది.

ఆయన వెంటనే కొండ దిగువకి వచ్చారు. చెప్పులు వేసుకోలేదు.

దిగువ మెహెరాబాద్‌కి ఎప్పుడూ బాబా రిక్షాలో వెడతారు.

కానీ ఈవాళ రిక్షా కోసం అడగలేదు.

బహుశా వెంటనే వెళ్ళాలనుకొన్నారేమో. రిక్షా అంటే, అది రెడీ అయ్యేవరకూ ఆగాలి కదా. ఈ హడావిడిలోనే బహుశా చెప్పులు కూడా మరచిపోయినట్లున్నారు.

వడి వడి వడిగా కొండ దిగిన బాబా రైలు పట్టాల దగ్గర ఆగిపోయారు.

పట్టాలకి అవతల ప్రక్క బాబాజాన్ నిలబడి వుంది. వీరిద్దరి మధ్య దూరం వో యాభయి అడుగులు వుంటుంది.

ఆ తల్లి దగ్గరకి ఈ బిడ్డడు వెళ్ళ లేదు. ఏ బిడ్డని చూడాలని కలవరించి పూనా నుంచి వచ్చిందో ఆ బిడ్డ దగ్గరకి ఆ తల్లి కదలి రాలేదు. కళ్లు కలిశాయి. మూగ భాషలో మాట్లాడుకొన్నారు.

బాబావారు మండలివారికి కనుసైగ చేశారు.

ఒకరు నాకు దగ్గరగా నిలబడండి.

మిగిలిన వాళ్ళు బాబాజాన్‌కి పాదాభివందనం చేయండి అని ఆదేశించారు. వారంతా పట్టాల అవతలకి వెళ్ళి, ఒక్కొక్కరే హజరత్ బాబాజాన్‌కి పాధాభివందనంచేసి, పాదధూళి శిరస్సుపై చల్లుకొని తరించారు.

ఇదేమీ పట్టనట్లు ఆమె తన మెహెర్‌ను చూస్తుండి పోయింది.

**'నాబిడ్డ' నా బిడ్డ** అంటూ మెహెర్‌ను చూసి పొంగిపోయింది.

ఎన్నో విషయాలు మాట్లాడింది. అవన్నీ మామూలు సంగతులు కావు. ఆధ్యాత్మిక రహస్యాలు. మండలివారికి అవి అంతుచిక్కలేదు. కానీ బాబాజాన్ మాటలకి మంత్రముగ్ధులైనారు.

ఆమె మాటల్లో వో తీయదనం వుంది. అదొక రాచఠీవి. అధికారం వుట్టి పడింది. ఆమె మాటల్లో.

బాబాజాన్ ఎక్కువసేపు లేదు. బాబాని కలిసిన కాస్సేపటికే తిరుగు ప్రయాణం కట్టింది. కారు ఎక్కే ముందు బాబాకేసి మరొక్కసారి చూసింది. కాస్తంత గొంతు తడి చేసుకొంది. కాసిని మంచి నీళ్ళు త్రాగింది.

బాబాజాన్ కారు కనుమరుగయ్యే వరకూ బాబా అలా చూస్తునే వున్నారు.

కారు కనుమరుగయ్యాక ఎగువ మెహెరాబాద్ దారి పట్టారు.

**'ఈవాళ నాకు సుదినం',** అన్నారు. **'నా జీవితం నేడు ఎంతో విశిష్టమైన రోజు. విలక్షణమైన రోజు అన్నారు.**

బాబాజాన్ గురించి ఆమె విశిష్టత గురించీ చాలాసేపు మాట్లాడారు.

మర్నాడు, (ఏప్రిల్ 2వ తేదీన) బాబా పూనా బయలు దేరారు.

మండలి వారూ వెంట వెళ్ళారు.

వీరు పూనా చేరేసరికి బాబాజాన్ బండ్ గార్డెన్‌లో అభిమానుల మధ్య వుంది.

బాబా బండ్‌గార్డెన్‌కి వెళ్ళలేదు.

నదికి ఆవతలి గట్టునే వుండి పోయారు.

మండలి వారు మాత్రం బ్రిడ్జి దాటి, బండ్ గార్డెన్‌కి వెళ్ళి బాబాజాన్ దర్శనం చేశారు. అందరూ వొక్కసారే వెళ్ళలేదు. ఒక్కొక్కరూ వెళ్ళి ఆ తల్లికి పాదాభివందనం చేసి తిరిగి బాబాదరికి చేరారు.

ఈ దర్శన కార్యక్రమం జరుగుతున్నంత సేపు బాబావారు కూర్చోలేదు.

నిలబడేవున్నారు.





అందరికీ దర్శనం కాగానే బాబా కారు ఎక్కారు.

మెహెరాబాద్ వాపసు వచ్చారు.

నిన్నటి రోజున దిగువ మెహెరాబాద్‌కి వచ్చిన ఆ తల్లి తన బిడ్డని చూసింది తప్ప అక్కున చేర్చుకొని ముద్దాడ లేదు.

నేడు పునా వచ్చిన బిడ్డ తల్లిని దూరాన్నుంచే చూశారు తప్ప పలకరించ లేదు.

దైవీ మానవుడికీ సద్గురువుకీ మధ్య మాటలు అవసరమా?

**వారిది దేవ భాష. మనుషులకందని మధురభాష వారిది.**

పూనా నుంచి తిరిగి వచ్చిన రెండువారాలకి అంటే ఏప్రిల్ 15వ తేదీ నుంచి బాబావారు కఠిన ఉపవాసదీక్ష పట్టారు. గతంలో రెండు కప్పులు కాఫీ త్రాగేవారు. ఇప్పుడు మానేశారు. గుక్కెడు మంచినీళ్ళు త్రాగుతున్నారు. అదీ రోజుకీ ఒక్కసారే సుమా.

ఇలా ఎంతకాలం వుపవాసం వుంటావ్ బాబా అని మండలివారు ఆదుర్దా వ్యక్తం చేశారు. మౌనమూర్తి చిరునవ్వు నవ్వారు.

ఎవరైనా కొందరు ఉపవాసం వుంటే, నేను నా దీక్ష మానేస్తాను అన్నారు.

ఎంతమంది వుంటే సరిపోతుంది బాబా అని కె.జె.దస్తూర్ అడిగాడు. ఎంతో మంది అక్కర్లేదు.

వో రెండు వందల మంది 24 గంటల ఏకకాలంలో ఉపవాసం వుండాలి.

సరే, బాబావారు కోరినట్లు రెండు వందలమంది ముందుకి వచ్చారు.

వీరంతా మెహెరాబాద్‌లో ఏప్రిల్ 24వ తేదీ ఉదయం ఉపవాస దీక్ష పట్టారు.

24 గంటల సేపు ఏమీ తినలేదు. కాసిని మంచినీళ్ళు త్రాగారు కొందరు. ఇంకొందరు వో కప్పు టీ త్రాగారు. అది టీ అనేకంటే డికాక్షను అంటే బాగుంటుంది. ఎందుకంటే పాలు లేని తేనీరు అది. ఆ తేనీరు బాబా కాస్తంత సేవించారు. మండలివారు తరచు ఇటువంటి టీ తీసుకొంటారని పాఠకులకి తెలుసు కదా.

ఈ ఇరవై అయిదవ తేదీ ఉదయం తొమ్మిందింటికి రెండు వందల మంది ఉపవాస దీక్ష ముగించారు. మీతోపాటే నేనూ అంటూ బాబావారు కూడా తమ ఉపవాసాన్ని విరమించారు. అందరికీ భోజనం ఏర్పాటు చేశారు. 'మీ అందరికీ నేనే వడ్డిస్తాను. మీ భోజనాలయ్యాక నేను కూర్చొంటాను, అని బాబా అన్నారు. అన్న ప్రకారం, రెండు వందల మందికీ బాబావారు స్వయంగా వడ్డించారు. వారు భోజనం చేశాక, తాము కాస్తంత ఎంగిలి పడి ఐదున్నర నెలలుగా సాగుతున్న ఉపవాసాన్ని విరమించారు. కాస్తంత అని ఎందుకు అంటున్నామంటే కొంచెం అంటే కొంచెం కూర, కాస్తంత అన్నంలో కలుపుకొని తిన్నారు. **– సశేషం**

# బాబా సన్నిధిలో..



ఒకప్పుడు బాబా దర్శనానికై కొంతమంది పల్లెటూరి వారు వెళ్ళారు. బాబా సన్నిధికి వారు వెళ్లి బాబాకు ఎదురుగా క్రింద పరచిన జంపకానా మీద కూర్చున్నారు.

బాబా వారిని కుశల ప్రశ్నలు అడిగారు.

అందులో ఒకనికి కాళ్ళు నొప్పిగా వుండటంతో తన కాళ్ళు ముందరకు జాపుకున్నాడు. మరు క్షణంలోనే తన తప్పు తెలుసుకుని, అయ్యో అనుకుని వెంటనే తన కాళ్ళు తనవైపు వెనక్కి ముడుచు కొన్నాడు.

బాబా ఇది చూసి, కాళ్ళు ఎందుకు ముడుచుకున్నావ్ అని ఆతడిని ప్రశ్నించారు.

పొరపాటు జరిగింది బాబా అంటూ, కాళ్ళు నెప్పి పెడుతుంటే, తమరున్న దిక్కుకు కాళ్ళు జాపినాను. వెంటనే నా తప్పు తెలుసుకుని మరల ముడుచుకున్నాను.

మన్నించమని వేడుకున్నాడు.

ఐతే బాబా ఏమన్నారు...

నీవు ఇంకొక వైపునకు జాపుకో అన్నారు.

బాబా చెప్పినట్లుగా చేశాడతను.

మరల వెంటనే తన తప్పయ్యిందంటూ వెనెక్కి తీసేసుకున్నాడు.

ఇది చూసిన బాబా తిరిగి ఏమయ్యిందని ఆతడ్ని అడిగారు.

బాబా అటువైపు కూడా కూర్చున్నట్లుగా నాకు కనుపించింది, అందువల్ల తన కాళ్ళు వెనక్కి తీసుకున్నానని చెప్పాడు.

ఆపై నాలుగు దిక్కులా ప్రయత్నించిన ఆతడు,

బాబాతో ... నేను అజ్ఞానిని.

నీవు సర్వాంతర్యామివి, నన్ను క్షమించు బాబా అన్నాడు.

బాబా చిరునవ్వులతో నేను అంతటా ఉన్నాను.

మీరు సుఖంగా ఆసీనులు కండి. మీకు ఏ విధంగా సుఖంగానూ, వీలుగా వుంటే ఆ మాదిరిగా హాయిగా, స్వేచ్ఛగా కూర్చోమని సలహా ఇచ్చారు.

ఈ విషయం పలు బాబా సహవాస్‌లకు హాజరయ్యే బాబా ప్రేమికులందరూ గమనించాలి. **- ఆర్. రామచంద్రయ్య, చింతల్.**





# మనస్సు దేవుడు

**-మల్లాది కృష్ణానంద్.**

ఆయన పేరు సుబ్బారావు. ఉంటున్నది- భాగ్యనగరంలోని వనస్థలిపురంలో. మొబైల్ ఫోన్ నెం.9848244767. వీరి పూర్తి అడ్రస్సు ఈ వ్యాసం చివరిలో చూడవల్సింది.

ఈయన గారేమీ మెహెర్‌బాబా ప్రేమికుడు కాదు. మెహెర్‌బాబాలో దైవీ శక్తి ఉందని మాత్రం నమ్ముతున్నవాడనాలి. సినిమా నటుడు యస్వీ రంగారావులా మెహెర్‌బాబా వుంటాడనేవారు. మాకు ఫ్యామిలీ ఫ్రెండ్. మా తమ్ముడు మల్లాది కిషోర్‌కి మాత్రం, మంచి సన్నిహిత స్నేహితుడు. వానికి గురుతుల్యుడూ అనొచ్చు. వీరింట సాంప్రదాయ సిద్దంగా వస్తున్న జ్యోతిష్యం, గృహ వాస్తు చెప్పడమే వీరి ప్రధాన వృత్తి. ఈయన **'వాస్తు' సిద్ధాంతిగా-** పలువురికి బాగా పరిచయం. కోరిన వారికి లెఖ్ఖలు కట్టి వారి భవిష్యవాణి చెప్తారాయన. మా తమ్ముడు మెహెర్ కిషోర్‌తో వున్న మంచి పరిచయంతో, వాళ్ళింటికి తరచు వెళ్తూ, వస్తూ మెహెర్‌బాబా గురించి రేఖామాత్రంగా తెలుసుకున్నాడాయన. కోఠి సెంటర్‌లోని నోరి సోదరులు, మంత్రవాదిలాంటి వారు కానీ హైదరాబాద్‌లోని బాబా ప్రేమికులెవర్నీ ఎరుగని వ్యక్తి- శ్రీ సుబ్బారావు. ఐతేనేమి, మెహెరాబాద్‌లో మెహెర్‌బాబా సమాధిని గత రెండేళ్ళలో ఆరు సార్లు దర్శించుకున్నానని ఆయన లెఖ్ఖకట్టి మరి చెప్పాడీమధ్యన. అహ్మద్‌నగర్‌లో ఈయన నుండి గృహ వాస్తు కోరే కన్నడ ప్రాంతీయ స్నేహితులుండటంతో, 'నగర్‌కు తాను తరచు వెళ్తున్నానని అలా వెళ్ళినప్పుడల్లా, బాబా సమాధిని కూడా తప్పక దర్శించుకుంటున్నానని, శ్రీ సుబ్బారావు చెప్పారు.

**ఆ మాదిరిగా, ఇటీవల అంటే 2010 మే 24న మెహెరాబాద్ వెళ్ళిన శ్రీ సుబ్బారావు ఇలా చెబుతున్నారు. ఇకపై ఆయన మాటల్లోనే పరిశీలించండి.**

2010 మే 24న మెహెరాబాద్ వెళ్ళాను. నా పని అయినాక ఎప్పటిలా మెహెర్‌బాబా సమాధి దర్శనార్థం బయలుదేరాను. అలా వెళ్ళేందుకు ముందుగా, ఈ దఫా దిగువ మెహెరాబాద్‌లో కొద్దిక్షణాలు ఆగి, ట్రస్టువారికి విరాళంగా రూ101/- ఇవ్వాలని వెళ్ళాను. ఆ దరిమలా బాబా సమాధికి చేరాను. బాబా సమాధి దగ్గర ధ్యానం అదీ చేసుకుని, అక్కడవున్న పుస్తకాలు చదువుతూ సమాధి ప్రాంగణంలో చాలాసేపు గడిపాను. సుమారు ఐదారుగంటలు అక్కడే వున్నాను. ఆ సమయంలోనే యధాలాపంగా జేబులో ఉన్న డబ్బులు లెఖ్ఖకై పాంటు జేబులో చెయిపెట్టుకునిచూస్తును కదా... గుండె జారిపోయినట్లైంది. 32 రూపాయలు మాత్రం చేతికి తగిలాయి. నా జేబులో ఇవికాక ఒక వెయ్యి రూపాయల నోటు కూడా ఉండాలి. దాంతో బస్సు టిక్కెట్టు తీసుకోవచ్చన్నది నా ఆలోచన. ఆ తర్వాత ఆలోచిస్తే ట్రస్టువారికి వంద

రూపాయలు అనుకుని ఆ వున్న ఒక్క వెయ్యి రూపాయల నోటు విరాళంగా ఇచ్చానని తెలిసింది. ఈ 32/-తో హైదరాబాద్ చేరడం ఎలా అన్నదే నా ఆలోచన. ఇక్కడ ఎవరినని అడగగలను. ఇలా ఆలోచిస్తూనే తిరిగి ట్రస్టు ఆఫీసుకు వెళ్ళి జరిగినదంతా వివరంగా చెప్పాను.

మీరిచ్చిన వెయ్యి రూపాయల నోటు మీరంటున్నట్లుగా **ఫలానా నోటు** అని గుర్తుపట్టగల్గితే వాపసు తీసుకెళ్ళమన్నారు, ట్రస్టు కార్యాలయ సిబ్బంది. ఆ వెయ్యి రూపాయల నోటు నెంబరు ఏమైనా చెప్పగలరా ? అని అడిగారు. వారి దగ్గర వెయ్యి నోట్లు నాలుగైదు దాకా వున్నాయి. వాటిల్లోంచి నేనిచ్చిన ఆ వెయ్యినోటును గుర్తుపట్టలేక మిన్నకుండి, తిరిగి బాబా సమాధి దగ్గర కొంత సేపు గడిపి, నా మనస్సులోని మాటగా - **నాకేం వద్దు బాబా - హైదరాబాద్‌కు తిరిగి వెళ్ళగల్గితే చాలని, నిజాయితీగా మెహెర్‌బాబాని కోరుకున్నాను.**

సాయంత్రమవుతోంది. ఏమీ పాలుపోక, టీ త్రాగుదామని దిగువ మెహెరాబాద్‌కు వచ్చాను. ఈ మీమాంశలో వుండగానే తెల్లగా, ఆకర్షణీయంగా వున్న ఓ నడివయస్సు వ్యక్తి తన నల్ల కారుని దిగువ మెహెరాబాద్‌లో రాష్ట్ర రహదారికి ఓ ప్రక్కగా ఆపి నిలుచుని వున్నాడు. ఆయన నన్ను చూసి, **నేను ఒంటరిగా హైదరాబాద్ వెళ్తున్నాను. మీరేమైనా వస్తారా?** అని అడిగాడు. వస్తానన్నాను.

కానీ అంటూ, నా జేబులో 32 రూపాయలు మాత్రం వున్నాయి. దారి మధ్యలో మీరేమైనా పెట్రోలు, ఇతరత్రా సాదర ఖర్చులంటే మాత్రం నా దగ్గర ఏమీ లేవని నిర్మొహమటంగా మనస్సులోని మాటను స్పష్టంగా చెప్పేశాను..

ఓ అలాగా, నాకు డబ్బులు కొరత ఏమీ లేదు. నిన్నేమీ డబ్బులు అడగను.మీరు వచ్చేలాగయితే రండి - అని అన్నాడు.

ఆ కారు నల్లరంగులో వుంది. 1950లలో వాడే ఫోర్డు కారులా, వింటేజ్ కారును పోలి వుంది. ఆయన నాతో తెలుగులోనే మాట్లాడారు. కారులో వెళ్తుంటే దారి పొడుగూతా అనేక ఆధ్యాత్మిక విషయాలు నాతో మాట్లాడారు. ఆయన కళ్ళలో ఎంతో ఆకర్షణ వుంది. మాటలు ఎంతో మధురంగా వున్నాయి. ఎన్ని మాటలనుకున్నారు ఆయన చెప్పింది... ఆ మాటలు ఎంతో ఫిలసాఫికల్‌గా వున్నాయి. ఇంతకీ సార్! మీరేం చేస్తుంటారు? అని అడిగాను.

నేనా.. నా జాబ్ గురించి నీకర్థం కాదులే. నేనొక సైంటిస్టుని అన్నాడాయన.

ఆయన పేరు అడిగారా? అని మేం అడిగితే, ఆ ధ్యాస రాలేదు సార్ అని శ్రీ సుబ్బారావు జవాబిచ్చారు.

ఆ మాదిరిగా ... ఆ మహానుభావుని మాటల మైకంలో మెహెరాబాద్ నుండి సుమారు ఐదున్నర గంటల్లో పటాన్‌చెరువుకు చేరాం. ఆయన ఎక్కడ వుంటారని





అడ్రస్ అడిగాను. రాజేంద్రనగర్ అని చెప్పి ఇంటి నెంబరుతో సహా ఇచ్చారు.

నేనుండేది వనస్థలిపురం అని చెప్పి, పటాన్‌చెరువులో దింపితే, ఇక్కడ్నుంచి రూ.23/-లతో నేరుగా మా వనస్థలిపురానికి సిటీ బస్సు వుంది. మీరు బి.హెచ్.ఇ.ఎల్.-లింగంపల్లి మీదుగా రాజేంద్రనగర్‌కు చేరవచ్చు అని చెప్పి, నేను పటాన్‌చెరువు బస్టాండ్ దగ్గర ఆయనికి మరోమారు నమస్కారం - థాంక్స్ చెప్పి దిగి, నేను నా బస్సు ఎక్కాను.

ఆయన మాటలు, ఆయన రూపం, మిరిమిట్లు గొలిపే ఆ కళ్ళు మరువలేక పోయాను. పెద్దాయనలా, తండ్రిలా, ఓ గురువులాగా అనిపించాడు. ఓ వారం రోజుల తర్వాత ఆ పెద్దాయనకు కృతజ్ఞతగా స్వీట్లు ఇద్దామని, ఆయన ఇచ్చిన అడ్రస్సు పట్టుకుని వెళ్ళాను. నాతోపాటు స్థానికంగా వున్న నాకు తెలిసిన ఓ పెద్దాయన్ని కూడా తీసుకెళ్లాను. కానీ లాభం లేకపోయింది. ఆయన ఇచ్చిన ఇంటి నెంబరు అడ్రస్సులో ఓ దేవాలయం వుంది. ఆ దేవాలయం ముంగిటనే నాతో తీసుకెళ్ళిన స్వీట్లు వుంచి నామానాన ఇంటి ముఖం పట్టాను.

మా ఐదున్నర గంటల రోడ్డు జర్నీలో మేం ఎక్కడా ఆగలేదు.

భోజనం, టీ/కాఫీలు మాత్రమే కాదు- లఘుశంక ఆలోచన కూడా మదిలోకి రాలేదు.

ఈ విషయం నేడు తలుచుకుంటేనే శరీరంపై రోమాలు నిక్కబొడుస్తున్నాయి.

ఆయన మాటలు ఆలకిస్తూనే నగరం చేరిపోయాను.

మెహెరాబాద్‌నుంచి హైదరాబాద్‌కి ప్రయాణ సమయం ఎంతలేదన్నా 10 గంటలుపైనే పడుతుంది. అదీకాక ఆ కారు పాతది, వింటేజి కారు కదా..

అంతేకాదు, ఫలహారాలకనీ, టీ, కాఫీలకనీ ఇతరత్రా కనీసం రెండు మూడు తూర్లు కారు తప్పక ఆపాల్సిందే. ఇది మా అనుభవం.

మెహెర్‌బాబా చిత్రపటంకేసి చూస్తుంటే మా మనస్సు కుదుట పడుతుంది. మనస్సు తేలికవుతుంది. కళ్ళు కన్నీటితో చిప్పరిల్లుతాయి. మెహెర్‌బాబా చిత్రం జేబులో వుంటేనే ప్రశాంతత చిక్కినట్లు వుంటుంది. బాబావారి ప్రేమను అనుభవించాలి కాని వర్ణించనలవికానిదని శ్రీ సుబ్బారావు ముగించారు. ఆయన **మనసు దేవుడనీ** అభివర్ణించారు. అదీ నిజమే...కదా...

**ఆయన చిరునామా**- ఎమ్. సుబ్బారావు, 74, శారదానగర్, ఫస్ట్ ఫేస్, హైకోర్టుకాలనీ దగ్గర, వనస్థలిపురం, హైదరాబాద్- 500 070.

# గృహ ప్రవేశం

విస్సంశెట్టి రాంమోహన్‌రావు, శివకుమారి గారి నూతన గృహప్రవేశము 21.06.2010న కళ్యాణ్‌నగర్, గోదావరిఖనిలో జరుపుతున్నట్లు ఆహ్వానము పంపారు.

# సంస్కారములపై చర్చా గోష్ఠి

## (అన్వేషి)

సంస్కారములు అంటే ఏమిటి?

మంచి సంస్కారములు అంటే ఏమిటి ?

చెడు సంస్కారములు? సంస్కారాలు ఎలా ఏర్పడతాయి? వాటి పని ఏమిటి??

సంస్కారములు ఎన్ని విధాలు, ఎన్ని రకాలుగా వున్నాయి? వీటి వలన కలిగే లాభనష్టాల బేరీజు, చెడు సంస్కారాల నిర్మూలన ఎలా సాధ్యం? చెడు సంస్కారాలను వదిలించుకుని భగవన్మార్గంలో తరించడం సాధ్యమేనా? సంస్కారములను వదిలించుకునేందుకు అవతారుని సహాయం ఎలా లభిస్తుంది? మన జీవిత లక్ష్యమైన ఆ పరాత్పర పరమాత్మునిలో ఐక్యం, ఇందుకు అవతారుని సహాయం...ఇలా ఈ అంశాలపై సుమారు నాలుగు గంటలపాటు సుదీర్ఘ చర్చాగోష్ఠి కార్యక్రమం జూన్ 27న హైదరాబాద్‌లోని జూబ్లీ సెంటర్‌లో జరిగింది. హైదరాబాద్‌లో వున్న బాబా ప్రేమికులతోపాటు, అనంతపురం జిల్లాలోని అనంతపురం, ధర్మవరం, కదిరి, తదితర సెంటర్ ప్రేమికులు, హైదరాబాద్ చుట్టు ప్రక్కల గల తెలంగాణా జిల్లాలోని బాబా సెంటర్‌ల ప్రేమికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

కాగా, ఈ చర్చా గోష్ఠిని ఆధునిక పద్దతిలో లాప్‌ట్యాప్‌పై పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌ను అతిపెద్ద ఫిల్ము స్క్రీన్‌పై బాబా ప్రేమికుడు జూబ్లీ సెంటర్ కార్యదర్శి శ్రీ పి. రాజేంద్ర మెహెర్, బాబా సేవలో నిమగ్నమైన ఒక తల పండిన ప్రేమికునిలా చక్కగా వివరించారు.

పైన పేర్కొన్న ప్రశ్నలకు అదనంగా మరెన్నో అంశాలకు సావధానంగా, సాధికారంగా తగినన్ని ఉదాహరణలు, చిన్ని కథలు, చక్కని చిత్రాలతో, సామాన్యులకు సయితం అర్థమయ్యే రీతిలో మెహెర్‌బాబా ప్రవచించిన సంస్కారములు అనే అంశంపై శ్రీ పి. రాజేంద్ర మెహెర్ చక్కగా వివరించారు. ఈ కార్యక్రమం ఆసక్తికరంగా వుందని పలువురు అభిప్రాయపడ్డారు. క్లుప్తంగా ఆనాటి ప్రధానాంశాలు ఇలా వున్నాయి...

**సంస్కారములు మన జీవిత గమ్యాన్ని నిర్దేశిస్తాయి.**

**అలా అనేకంటే మన జీవిత గమ్యాన్ని శాసిస్తాయనడం సబబు.**

ఆధ్యాత్మిక పథంలో వున్న ప్రతివానికీ సంస్కారములు అంటే కొద్దోగొప్పో అవగాహన వుంటుంది. సంస్కారములకు పర్యాయపదంగా - కొందరయితే, గత జన్మల పాపాలంటూ వుంటారు.





**ఏ జన్మలో చేసిన పాపపు కర్మయో ఈ జన్మలో యిలా వున్నామని పలువురు వాపోతుండటం కద్దు!! ఇదిగో- అపాప- పుణ్యాలనే సంస్కారములు అని ఆధ్యాత్మికులు అన్నారు.**

భగంతుడు మానవ రూపధారిగా వచ్చిన ప్రతి సారీ ఈ సంస్కారములు - (పాప పుణ్యాలను ) ప్రోది చేసుకోవడంపై ఎంతో చెప్పారు. ఐతే ఈ అవతార కాలంలో, అవతార్ మెహెర్‌బాబా తన ప్రవచనములలో, సంస్కారములు 'IMPRESSIONS' గురించి ఎంతో వివరంగా చెప్పారు. స్వయంగా ఈ విషయాన్ని మెహెర్‌బాబా కూడా స్పష్టంగా ప్రకటించారు. "సంస్కారములు- దాని నుండి తప్పించుకునే విధానాలపై అచ్చులో సుమారు 300 పుటలకు పైగా మెహెర్‌బాబా అనేక సందర్భాలలో వివరించారు.

మెహెర్‌బాబా ప్రవచనాలు **'DISCOURSES'** పేరిట గల 430 పేజీల గ్రంథంలో సంస్కారములు గురించి చాలా వివరంగా లభిస్తున్నాయి. సుమారు 45 అంశాలపై ఈ గ్రంథంలో మెహెర్‌బాబా ఎంతో చక్కగా, స్పష్టంగా మానవ జీవిత లక్ష్యంపై వివరించారు. ఈ గ్రంథం చదివిన వారికి మాన జీవిత లక్ష్యం, మార్గం, ఒక దిశా నిర్దేశం అవలీలగా అర్థమవుతుంది. ఈ పుస్తకంలోని పేజీ నంబరు 32 నుండి 57 దాకా సుమారు 25 పేజీలలో సంస్కారములు గురించి మెహెర్‌బాబా చాలా స్పష్టంగా వివరించారు.

**మానవ జీవన పరిణామ క్రమం నుండీ అంచెలంచెలుగా సంస్కారాలు జన్మతః మనల్ని వెన్నంటి వుంటాయని, బాబా చెప్పారు.** ఒక పలుచని తెల్లని గుడ్డపై చెరిగిపోని నూనె మరకను పోలి మన జీవితం పొడుగూతా ఈ సంస్కారములు మనవెన్నంటి వుంటాయని బాబా అన్నారు.

మనం చేసే పనులే- మంచీ- చెడు సంస్కారాల ఏర్పాటుకు నాందీవాచకం పలుకుతాయన్నారు.

సంస్కారములు ఏర్పడడానికి మనస్సులో ఓ చిన్ని ఆలోచన చాలన్నారు.

మాట్లాడ్డం, వినడం, ఆలోచించడం, చూడడం, తినడం, నిద్రించడం ఇలా అన్నింటా, అన్నింటి వల్ల సంస్కారములు మనకు వస్తాయన్నారు.

మన గత జన్మల నుంచి రాబడిగా వుస్తున్న సంస్కారాలే, ప్రస్తుతం మనం ఆనందంగా వుండటానికైనా, సుఖంగా వుండటానికైనా లేదా అందుకు భిన్నంగా వుండటానికీ దోహద పడుతోందని మెహెర్‌బాబా వివరించారు.

మనం పీల్చే శ్వాస, గాలి, కళ్ళు మూసి కనురెప్ప తెరచడం దాకా, చేతి వేళ్ళు కదలిక కూడా గత జన్మ సంస్కార సేతు బంధనమేనని బాబా అన్నారు.

క్లుప్తంగా చెప్పాలంటే మన మంచిపనులు, మంచి మాటలు మంచి సంస్కారాలను,

**అథవా** చెడు సంస్కారాలు మన జమా ఖర్చుల్లో వచ్చి చేరతాయని బాబా అన్నారు.

సంస్కారాలను పరిత్యజించి జీవిత లక్ష్యమైన పరమాత్మను చేరాలంటే- అవతారుని కృప వల్లనే సాధ్యమని బాబా అన్నారు. అవతారుని కృప, **ఆయన నజర్** ఒక్క క్షణం లభించినా ఎన్నో జన్మల నుంచి ప్రోది చేసుకున్న సంస్కారాలన్నీ ఒక సెకనులో మటుమాయమయి పరమాత్మలో లీనమవగలరని బాబా ప్రకటించారు.

ఇదెలా సాధ్యమో ఒక చిన్న ఉదాహరణగా చెప్తూ-

ఒక పెద్ద గడ్డివామును చిన్న అగ్గిపుల్ల మంటతో ఎలా మసిచేయవచ్చో, అదే మాదిరిగా అవతారుని కృప లభిస్తే సంస్కారాల నిర్మూలన సాధ్యమని బాబా వివరించారు.

ఐతే అవతారుని కృప ఎలా సాధ్యమౌతుంది?

అవతారుడిని ప్రేమించడం ద్వారా, ఆయన కరుణ, కృప లభిస్తుంది.

అవతారుడి సన్నిధికి చేరడం ద్వారా, అవతారుడిని ఆశ్రయించడంతోనే, మనలోవున్న అనేక చెడు సంస్కారాల నిర్మూలన జరుగుతుంది.

మన నడవడిలో గణనీయమైన మార్పు వస్తుంది.

అంతవరకూ తెగిన గాలిపటంలా యిష్టమొచ్చిన రీతిలో జీవితం గడిపిన వ్యక్తిలో కూడా విశేష మార్పు గోచరిస్తుందన్నారు. ఇదంతా అవతారుని చెంతకు చేరడం వల్ల సాధ్యమౌతుందని, క్రమేణా ఆధ్యాత్మిక ఉన్నతస్థితికి చేరడానికి మార్గం సుగమనం అవుతుందని బాబా పేర్కొన్నారు. అప్పటిదాకా ప్రోది చేసుకున్న చెడు సంస్కారాల నిర్మూలన సులువవుతుందన్నారు.

అవతారుని కరుణ, కృప లభిస్తే, ఒక చెట్టు మొదల్ని కూకటివ్రేళ్ళతో పెకిలించినట్లు ఆ వ్యక్తి చెడు సంస్కారాలన్నీ నశించిపోతాయన్నారు.

ఐతే, ఇది చెప్పినంత సులువు కాదు.

ఇందుకు పూర్తి విధేయత, గురువాజ్ఞను శిరసావహించడంలో ఎలాంటి పొరపచ్చాలు ఉండరాదన్నారు. అవతారుడి ఇచ్ఛ ప్రకారం నడుచుకోవడం ప్రస్తుతాంశంలో అత్యవసరం. మెహెర్‌బాబా తన ఇచ్ఛ- My Wish పేరిట ఇచ్చిన ఆరు అంశాలను తు.చ తప్పక నడుచుకోవడం ద్వారా సంస్కారముల బంధనం నుండి ఆమడ దూరంలో వుండొచ్చు. మెహెర్‌బాబా తన సందేశంలో తన ప్రేమికులకు

**The aim of life is to love God. The goal of life is to become one with God** అని బాబా ప్రకటించారు.

ఈ దిశా మార్గంలో ముందుకు పయనించాలనుకోవడం ముదావహం!!

బాబా మండలి సభ్యులందరూ ఈ విషయాలను ఆచరణలో అమలుపరచి రుజువు పరిచారు.

వారందరూ మనకు ప్రాతఃస్మరణీయులు కావాలి !! !!!!





**పుస్తక సమీక్ష**

# మెహెర్ దేవునితో.....



తాడేపల్లిగూడెం సెంటర్ బాబా ప్రేమికులు, బాలగోపాల భాస్కర రాజు గారు బాబా ప్రేమలో తాను ఓలలాడిన విషయాలను ఆత్మకథగా, కూలంకషంగా రాసుకున్న చిన్న సంకలనమే - **మెహెర్ దేవునితో.. గ్రంథం.** శ్రీ భాస్కర రాజు పశ్చిమ గోదావరి జిల్లా వరిఘేడులో 10.08.1918లో జన్మించారు. తల్లి శ్రీమతి వెంకయ్యమ్మ, తండ్రి శ్రీ చంద్రరాజు. చిత్ర కళాధ్యాపకుడిగా 1947 జూలై 28న పశ్చిమ గోదావరి జిల్లా పరిషత్ హైస్కూల్లో చేరి 1975 ఆగస్టు 9న పదవీ విరమణ చేశారు. ఆంధ్రుల చరిత్రలో ప్రత్యేక స్థానం పొందిన ఆంధ్ర జాతీయ కళాశాల మచిలీపట్నంలో ఆయన చిత్ర కళాధ్యయనం చేశారు.

బహుముఖ ప్రజ్ఞాశాలియైన అడవి బాపిరాజు వీరికి చిత్రలేఖనంలో గురుతుల్యులు. మెహెర్‌బాబా తన రెండవసారి ఆంధ్రా పర్యటనకు వచ్చినప్పుడు భాస్కర రాజు గారిని ఉద్దేశించి **He is first Lover of Baba in Andhra** అని అభివర్ణించారు. మెహెర్‌బాబాలో తన ఇలవేల్పును దర్శించుకుని మెహెరుని సేవలో, స్మరణలో అనుక్షణం సేదతీరుతున్న శ్రీ భాస్కరరాజు గారు తెలుగువారందరికీ చాలాకాలంగా పరిచయమే. **మెహెర్ దేవునితో' - అనే గ్రంథంలో** తన ఆత్మకథగా 1952 నవంబరు 7,8,9 తేదీలలో మెహెర్‌బాబా భాస్కరరాజు బుర్రకథ దళాన్ని ప్రత్యేకంగా మెహెరాబాద్‌కు ఆహ్వానించడం, బాబా ఎదుట నమో మెహెర్‌బాబా ప్రార్థనా గీతాన్ని ఆలాపించడం, మెహెర్‌బాబా ఆంధ్రా పర్యటనలో వారి ఇంటిని సందర్శించడం, మెహెర్‌బాబా భాస్కరరాజుని ఉద్దేశించి పంపిన లేఖలు, అభినందనలు, ఆశీర్వాదాలు ఇతరత్రా సుమారు 58 అంశాలలో - ఎంతో వివరంగా 77 పేజీలలో చక్కగా వివరించారు. మెహెర్‌బాబా ప్రవచించిన అనేక అంశాలు గల భగవద్వచనం **"God speakes"** ను కూలంకుషంగా అర్థంచేసుకుని, సాధికారంగా, సహేతుకంగా మన దేశంతో పాటు అమెరికాలోని అనేక బాబా సెంటర్లలో ఆయన ప్రసంగించారు. **"God speakes" - Divine Theme** చార్టును తయారు చేసిన గొప్ప చిత్రకళాధ్యాపకుడాయన. ఈ చార్టు ప్రస్తుతం మెహెరాబాద్‌లో ఆర్కైవ్స్‌లో భద్రపరిచారు. మెహెరుడి మనసు దోచిన గొప్ప ప్రేమికుడు శ్రీ భాస్కరరాజు అని ఆయన అభిమానులు కీర్తిస్తారు.

**ప్రాప్తి స్థానం- వెల అమూల్యం, మెహెర్‌కుటీర్, సుబ్బారావు తోట, డాఫేదార్ స్ట్రీట్, 3-5-19, తాడేపల్లిగూడెం - 534 101, పశ్చిమగోదావరి జిల్లా.**

# నీ నామమే... నీ రూపమే

-డాక్టర్ యన్.జ్ఞాన కుమార్, నిజామాబాద్.

ఎచ్చోటగాంచినా... నీ నామమే
ఎందెందు వెతకినా... నీ రూపమే
కరుణాలవాల మెహెరుబాబా..
జాగేలనయ్య వేగమమ్ము బ్రోవ... ॥ ఎచ్చోట॥

1. తిరిగి .. తిరిగి నేను తికమకలే పడ్డాను
వెతకీ వెతకీ నేను వేసారి పోయాను
కొండంత ఆశతో నీ కొండకు నేనొస్తే
కోరికలు లేకుండా ప్రేమించమన్నావూ ॥ ఎచ్చోట॥

2. పూనాలోనా నీవు జన్మించీ నావు
ప్రేమావతారుడవై ఇలలో వెలిశావు
మౌనములోనే నీవు విశ్వమంత తిరిగావు
దివ్యప్రేమ నెందరికో పంచి పెట్టినావూ ॥ ఎచ్చోట॥

3. మస్తులను ఉద్దరించి కుష్టులకు సేవ జేసి
మెహరబాదు ప్రాంతమును కేంద్రముగా జేసుకొని
దీనజనులకొరకు నీవు పాఠశాల నడిపితివీ
ప్రేమాశ్రమాలెన్నో స్థాపించితివయ్యా ॥ ఎచ్చోట॥

4. ఉన్నతోన్నతుడ నేనని చాటి చెప్పినావు
సర్వోన్నతుడను నేనని ఎలుగెత్తి చెప్పినావు
నీవు నేను అందరు ఒకటని యన్నావు
ప్రేమ కొరకు అందరినీ ప్రేమించమన్నావూ ॥ ఎచ్చోట॥

## దేవరావు గారి భార్య మృతి

బాబా ప్రేమికులు, బెంగుళూరు సెంటర్, భైరమంగళ విశ్వ ఆధ్యాత్మిక కేంద్ర నిర్వాహకులు శ్రీ వి. దేవరావు గారి భార్య శ్రీమతి డి.కళావతి బాయి (59) 2010 ఏప్రిల్ 26 ఉదయం 11.30 ని॥ బాబాలో ఐక్యమయ్యారని, బాబా ప్రేమికులు తెలిపారు. ఆమె ఆత్మకు శాంతి కలగాలని అవతారుడిని ప్రార్థించినట్లు వారు తెలిపారు





# మౌనమా!

రచన- శ్రీ బండవరం రంగనాథ స్వామి

**మౌనమా... మౌనమా...** ॥2॥
మౌనావతారా... మేహేర్‌బాబా ॥మౌనమా॥
కృతయుగమ్ములో - **'మౌనము'** వల్లనే
సృష్టిఅంతయు - సుభిక్షమైనది॥
త్రేతాయుగమున- మౌనుల రక్షింప
రామచంద్రునిగ- అవతరించితివి. ॥మౌనమా॥

ద్వాపరయుగమున- **మౌనము** నటియించి
పార్థుని చేతనే- యుద్ధము చేయించి॥
ధర్మస్థాపనమె- ధరణి చేసితివి
కృష్ణమూర్తిగా- కృప వహించితివి ... ॥మౌనమా॥

బుద్ధుడిగా నియమ - బద్ధజీవితము
**మౌనముగా** అహింస- నేర్పితివి
ఏసుగ శిలువను- ఎక్కినప్పటికి
**మౌనముగా** బాధ- భరియించితివా ॥మౌనమా॥

కలియుగమందున- మేర్వానుడవై
**మౌనముతోనే**- మేల్కొలిపితివి
**మౌనమే** ... అర్థం- పరమార్థమ్మని
**మౌనమే... 'భగవద్ రూప'** మంటివి ॥మౌనమా??

## భార్యా వియోగం

స్వాతంత్ర్య సమరయోధుడు, మెహెర్‌బాబా ప్రేమికుడు మెహెర్‌శ్రీ చేపూరి విఠల్ గారి ధర్మపత్ని హనుమమ్మ గారు (80) 3.06.2010నాడు సా॥4.30 గంటలకు కాలధర్మం చెందారు. ఆమె ఆత్మశాంతికై సిరిసిల్ల ప్రేమికులు 2 నిముషాలు మౌనం పాటించారు. 13.06.2010 నాడు వారి గృహంలో సాయంకాలం భజన- సత్సంగ్ కార్యక్రమం జరిగింది. సామల రాజమల్లయ్య గారు సెంటర్ అధ్యక్షులు మరణం గూర్చి బాబా ప్రవచనా సారాంశాన్ని అందజేసారు - **సామల రాజమల్లయ్య**

*(గత సంచిక తరువాయి)*

# బాటసారులు

ఒక వారంరోజులు బాబా వద్ద వున్న తరువాత అతడు పంపివేయబడెను. వెళ్లేటప్పుడు ఒక నెమలికంఠం రంగు శాలువా ఒక బూనీసు అతనికి యివ్వబడెను. బాబా చెప్పిన ప్రకారం అతనికి ఆ ఊరులోనే ఒకరి ఇంట్లో భోజనం పెట్టే ఏర్పాటు కూడా చేయబడినది. ఆ సంవత్సరంలోనే జూన్ మాసములో మోటారు పర్యటన ముగించుకుని బాబా మెహెరాబాద్ తిరిగి రాగానే లఖన్‌షాను మరల బాబా వద్దకు తీసుకొనివచ్చి నప్పుడు అక్కడ పదిహేను రోజులుండెను. ముఖము బాగా కనిపించేదిగా ఒకటిన్ని బాబా అతనిని స్నానం చేయించుచుండగా ఒకటిన్ని ఫోటోలు తీసేరు. ఈ సాంగత్యం తర్వాత లఖన్‌షాను అజ్మీరు పంపివేసిరి తరువాత లఖన్‌షా అక్కడనుండి యేమయ్యేడో యెవరికీ తెలియదు. అతడు మరణించి యుండవచ్చును కూడా. లేక యేదో తెలియని చోటికి వెళ్ళియుండవచ్చును.

ఖబరిస్తాన్‌వాలా పొట్టిగా వుండే ఒక చిన్నమనిషి. అతడు యాభైయో పడిలో వుండవచ్చు. అతడొక గోరీవద్ద నివాస ముండెను. అది మూడడుగుల యెత్తున కట్టబడిన చిన్న మందిరం. ఒక వైపున క్రిందుగా చిన్న ద్వారమున్నది. ఖబరిస్తాన్‌వాలా ఒక చిరిగిపోయి మాసిన లుంగీ మాత్రం కట్టుకుని వున్నాడు. చొక్కా అదీ ఏమీలేదు. కుళ్ళు కాలవలలోని నీరు త్రాగేవాడు. పైగా చెపితే ఆశ్చర్యం వేస్తుంది. ఈ కంపుకొట్టే పానీయం త్రాగి చాలా ఆరోగ్యంగాను బలంగాను వుండేవాడు. ఒక పాత డబ్బా ఒకటి కూడా తీసికెళ్ళేవాడు. వచ్చేపోయే వాళ్ళను ఒకటి రెండు డబ్బులు అడుగుతూ వుండేవాడు. దుకాణదారులనుంచి మిఠాయి, గృహస్తులనుంచి కొంచెం కొంచెం అన్నం పెట్టించుకుని తింటూ వుండేవాడు. అతనంటే అందరికీ గౌరవమే. అందుకని యేది అడిగినా ఇచ్చెడివారు. అతనెప్పుడూ సంతోషంగా వుండేవాడు. ఎల్లప్పుడు ఉత్సాహంగాను ఉల్లాసంగాను వుండడం అతనికి కలిగిన ఒక దివ్యమైన వరం కాబోలు. అంతేకాదు, ఇతరులను కూడా సంతోషపరచే నేర్పు అతనిలో బాగా వున్నది. హాస్యపూరితమైన అతని ముఖము, అతని పొట్టి దేహము చూచి బాబా అతనికి సోక్రటీస్ అని మారు పేరు పెట్టారు. అతడు పంచమ భూమికలోనున్న చాలా మంచి మస్తు అని బాబా చెప్పేరు.

కాకా అతనిని మొదట కలుసుకున్నాడు.అప్పుడు ఆ చిన్న ద్వారంలోంచి దూరి లోపల చీకటి గోరీ మందిరంలో ప్రవేశించి అక్కడ క్రింద కూర్చుని సోక్రటీస్‌తో చాలా మృదువుగా సంభాషణ ప్రారంభించి బాబా ఇంటికి అతనిని రమ్మని కోరేడు. ఇల్లాటి





మస్తులను తియ్యటిమాటలతో జయించుకుని వెంటబెట్టుకు రావడంలో కాకా సిద్ధహస్తుడు. కాని సోక్రటీసు మొదట్లో కొంచెం తప్పించుకుందామని చూసేడు. కాకా చేతిలో ఒక దమ్మిడీపెట్టి గోరీ గృహమునుండి బయటికి వచ్చి ఆ వీధిలోకి వచ్చి నడవడం ప్రారంభించేడు. కాకా వెనకాల బయలుదేరి కొంతదూరం వచ్చాక యోలాగో ఒక టాంగా (జట్కా బండి)లో యెక్కించి లఖన్‌షాతో కూడా బాబా యింటికి తీసుకువచ్చేడు.

అజ్మీర్‌లో గడిపిన రోజులలో మరపురానివి, ముఖ్యంగా బాబా అక్కడ జరిపిన మస్తు కార్యక్రమం అలాంటిది. అందులో ఒకానొక టాంగా తోలేవాడు. పేరు ఫతేఖాన్ చాలా సాయపడ్డాడు. ఫతేఖాన్ సహకారం వల్ల బాబా పని తేలిక అవడమే కాకుండా చాలా వినోదకరంగా కూడా జరిగింది. ఫతేఖాన్ హిందూ కుటుంబములో జన్మించాడు. తల్లిదండ్రులు మరణించుట వల్ల ఆ బాలుని మహమ్మదీయుడొకడు పెంచుకున్నాడు. ఇస్లామ్ మతం ఇచ్చాడు వాడికి, దగ్గరే ఉంచుకొని పెద్దవాడిన చేసేడు. ఒక టాంగా యిచ్చి దాని వలన జీవనం సాగే యేర్పాటు కూడా చేసేడు. క్రమంగా కొన్నాళ్లకి, ఇస్లాం మత నియమాలను ఉల్లంఘించి త్రాగుడు ప్రారంభించి అందులో పెద్ద త్రాగుబోతని ప్రసిద్ధికెక్కేడు. అయినప్పటికి సాధువులంటే అతనికి ఎంతో గౌరవం. అతని ప్రేమ మూడింటి మీద కేంద్రీకరింపబడింది. (1) సారా (2) గుఱ్ఱం బండి (3) ప్రియమైన అజ్మీరులోగల సాధువులూ– మస్తులు.

మస్తులను కనుగొనుటలోను, ప్రతి రాత్రి ఖ్వాజాసాహెబ్ దర్గా వద్ద బాబా గదికి బాబాను తీసుకువెళ్ళి మరల తెల్లవారు జామున రెండుగంటలకో మూడుగంటలకో బాబాను వారియింటి వద్ద దిగబెట్టడంలోను ఫతేఖాన్ అమూల్యమైన సహాయం చేసేడు. బాబా యెడల అతనికి అపరిమిత భక్తి కలిగింది. అతడు చనిపోయిన విషాదవార్త బైదుల్‌కి తెలిసింది. 1945లో ఫతేఖాన్‌కి చాలాపెద్ద జబ్బుచేసిందిట.చనిపోయేముందు బాబా ఫోటోను అది ఎప్పుడూ తన యింటిలో ఉంచుకునేవాడు– తెమ్మని చెప్పేడుట అజ్మీరు వచ్చినప్పుడెల్ల బాబాకు తప్పకుండా తన సలాములు చెప్పుకోవాలని తమ్ముడితో అనేవాడట. బాబా ఫోటో తెచ్చిన తరువాత దానికేసి తదేక దృష్టితో చూస్తూ ప్రాణం వదలిపెట్టేడుట.

ఫతేఖాన్ టాంగాలోనే ప్రథమంగా లఖన్‌షాయున్న ఖబ్రీస్తాన్ వాలాయున్ను ఇద్దరు కలసి బాబా వద్దకు తీసుకొనిరాబడిరి.

ఒక త్రాగుబోతు, బాబా శిష్యుడొకరు, పంచమ భూమికలో ఉన్న మస్తు ఒకడు ఆరవ భూమికలో ఉన్న మస్తు ఒకడు వీళ్ళంతా కలసి ఒక టాంగాలో కూచుని బాబా యింటికి వెళ్ళేరంటే తమాషాగా ఉంటుంది.

**– సశేషం**

# జీవిత సభ్యత్వం

## 2010 జూన్-జూలై నెలలో పంపిన వారి వివరాలు

| నెం. | | పేరు, ప్రాంతము | చెల్లించిన సొమ్ము |
|---|---|---|---|
| 1. | జూలై | జి. కిషన్, హైదరాబాద్ | రూ. 1000.00 |
| 2. | జూలై | మిర్యాల రాజేంద్ర కుమార్, నల్గొండ | రూ. 1000.00 |
| 3. | జూలై | గూడే వెంకట్రామయ్య, హైదరాబాద్ | రూ. 1000.00 |
| 4. | జూలై | ప్రసాద్‌రాజు, హైదరాబాద్ | రూ. 1000.00 |
| 5. | జూలై | మూర్తి రెంటాల, మండపేట, తూగోజి | రూ. 500.00 |
| 6. | జూలై | బి.శ్రీనివాసరావు, రాజమండ్రి, తూగోజి | రూ. 500.00 |
| 7. | జూలై | బి.నాగభూషణం, శ్రీకాకుళం | రూ. 500.00 |
| 8. | జూలై | పి. రఘురాం, ధర్మవరం, అనంతపురం | రూ. 500.00 |
| 9. | జూలై | కె.ఆంజనేయులు, హైదరాబాద్ | రూ. 500.00 |
| 10 | జూలై | వి.సయిదయ్య, వాడపల్లి, నల్గొండ | రూ. 1000.00 |
| 11. | జూలై | కె.చంద్ర జోష్న, విజయవాడ | రూ. 1000.00 |
| 12. | జూలై | ఎస్.కె.బాబు, విశాఖపట్నం | రూ. 500.00 |
| 13. | జూలై | మ్యాడం నర్సింహులు, నిజామాబాద్ | రూ. 500.00 |
| 14. | జూలై | అవతార్ మెహెర్‌బాబా సెంటర్, గాజువాక | రూ. 1000.00 |
| | | **మొత్తం** | **రూ.10,500.00** |

# జీవిత - వార్షిక సభ్యత్వం

1. మెహెర్‌బాబా పత్రిక జీవిత సభ్యత్వం రూ. 1000/- (వెయ్యి రూపాయలు).
2. రెండు దఫాలుగా కూడా రూ.500/- చొప్పున చెల్లించవచ్చు.
3) బ్యాంకు డ్రాఫ్టు లేదా బ్యాంకు చెక్కు ద్వారా పంపగోరు వారు శ్రీమతి నిర్మలాదేవి, హైదరాబాద్ పేరున పంపగలరు.

మా అడ్రస్: **ఎడిటర్, మెహెర్‌బాబా, గోదావరి గార్డెన్స్, బాబాస్ హౌస్, యాప్రాల్, ప్లాట్ నెం.32, జె.జె. నగర్ కాలనీ, సికింద్రాబాద్-500 087, ఫోన్: 99595-53218.**





# జిల్లా గ్రంధాలయములు

శ్రీ బి. క్రిష్ణయ్య, హైదరాబాద్ వారి సౌజన్యంతో **మెహెర్‌బాబా మాసపత్రికను** రాష్ట్రంలోని 24 జిల్లా గ్రంధాలయములకు గత ఐదు సంవత్సరములనుండి ప్రతి నెలా పోస్టులో పంపుతున్నాం.

కాగా ఆయా జిల్లా గ్రంధాలయ నిర్వాహకులు సక్రమముగా మెహెర్‌బాబా పత్రికను పాఠకులకు అందుబాటులో ఉంచుతున్నారా? లేదా? అనే మీమాంశలో మేం ఉన్నాం. కావున ఆయా జిల్లా కేంద్రాలలో నివాసముంటున్న బాబా ప్రేమికులు తప్పనిసరిగా ఒకసారి స్థానిక గ్రంథాలయానికి వెళ్ళి పత్రిక సక్రమ పంపిణీ జరుగుచున్నదా! లేదా! అని తెలుసుకొనగలరని విజ్ఞప్తి చేయుచున్నాము.

దయచేసి తగిన వాకబు చేసి ఒక పోస్టుకార్డుపై

శ్రీ బి.కృష్ణయ్య, Superintendent of Customs and Central Excise (Retired) Customs, Central Excise & Service Tax Consultant , Res: Plot No.71, Vahininagar, Sikh Road, SECUNDERABAD - 500 009. Ph:27897163, 9908210580

# స్పందించండి

ప్రియతమ అవతార్ మెహెర్‌బాబావారు ఆంధ్రాలో పర్యటించిన పలు ప్రదేశాలు నేడు పుణ్య స్థలాలుగా విరాజిలుతున్నాయి. ఆయన అనుగ్రహంతో పలుచోట్ల మెహెర్‌బాబా సెంటర్లు ఏర్పడినవి. ఈ మెహెర్ కేంద్రములో రానున్న తరాలవారికి మార్గదర్శకం కాబోతున్నాయి. కావున దీనిని దృష్టిలో ఉంచుకొని ఆంధ్రాలో నున్న మెహెర్ కేంద్రములు మాతో సహకరించి, ఆ సెంటర్ యొక్క భవనం ఫోటో, లోపలి ఫోటోలు అందముగా తీయించి, ఆ సెంటర్ ఎప్పుడు స్థాపించబడింది, సెంటర్ యొక్క ప్రాముఖ్యత, చిరునామా, ఫోను నెంబరు మరియు ఏ వారంలో సంకీర్తన, సమావేశములు జరుగుచున్నవో, అలాగే ఆ సెంటర్ రైల్వేస్టేషన్, బస్సు స్టేషన్‌లకు ఎన్ని కిలోమీటర్ల దూరంలో ఉందో వ్రాసి మాకు జూలై 31వ తేదీ లోపల పంపితే ఆ సెంటర్లన్నింటి ఫోటోలతో, వివరాలతో చక్కగా **"అవతార్ మెహెర్‌బాబా కేంద్రమార్గదర్శిని" (Information guide)** మాదిరి ప్రచురింపగలం. త్వరపడి మాకు వెంటనే ఈ క్రింది చిరునామాకు పంపమని ప్రార్థన.

**శ్రీ వల్లూరి నాగేశ్వరరావు, డోరు నెంబరు 10.1.61. మెహెర్‌నగర్, పాత గాజువాక, విశాఖపట్నం-530 026, సెల్. 9948281785**